నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 11, జనవరి 2026 16 పేజీలు



# జాతీయ రహదారిపై..



# ట్రాఫిక్.. జామ్

చౌటుప్పల్, జనవరి 10 ప్రభాతవార్త

సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్న సీమాంధ్రులు కుటుంబ సభ్యులతో కలిసి స్వస్థలాలకు వెళ్తున్న సందర్భంగా శనివారం హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి గ్రామంలోని టోల్ ప్లాజా వద్ద ప్రయాణికులతో కిటకిటలాడింది. కిలో మీటర్ల దూరం వాహనాలు పేరుకపోయాయి. గంటలు గడిస్తే తప్పా టోల్ గేట్ దాటే పరిస్థితి లేకుండా పోయింది. సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైద్రాబాద్‌లో ఉంటున్న సీమాంధ్ర ప్రాంతానికి చెందిన వారు ప్రత్యేక వాహనాలను తీసుకుని స్వగ్రామాలకు తరలి వెళ్తున్నారు. సంక్రాంతికి సెలువులు ప్రకటించడంతో ఆంధ్ర, కోస్తా ప్రాంతాలకు చెందిన లక్షలాది మంది ఇంటి బాట పట్టారు.



హైద్రాబాద్ నుంచి తెల్లవారుజాము నుంచే వాహణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని చౌటుప్పల్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా తంగడపల్లి చౌరస్తా, వలిగొండ క్రాస్ రోడ్డుల వద్ద ఉన్న రోడ్ క్రాస్‌లో బారీకేట్లు ఏర్పాటు చేసి పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు. పంతంగిలోని టోల్‌ప్లాజాలను సందర్శించి జాతీయ రహదారిపై రాకపోకలను పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు.



2 లో..

# ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు

జంక్షన్ల వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు

ట్రాఫిక్ డైవర్షన్

బ్లాక్ స్పాట్స్, ప్రమాదకర క్రాసింగ్ ల వద్ద ప్రత్యేక చర్యలు



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

2 లో..



2 లో..

# డ్రోన్ కెమెరాతో నిఘా

సురక్షితంగా గమ్యం చేరుకోవాలని పూవులు అందించి సూచనలు

వాహనాల డైవర్షన్ బోర్డ్ గమనించాలి

రహదారి వెంట గ్రామాల రైతుల అప్రమత్తత అవసరం : ఎస్పీ నరసింహ

సూర్యాపేట, జనవరి 10, ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగ సందర్భంగా జాతీయ రహదారి 65 పై పట్టణ పరిధి ఎఫ్ సి ఐ గోదాం వద్ద వాహనాల రద్దీని జిల్లా ఎస్పీ నరసింహ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా డ్రోన్ కెమెరాతో రహదారిపై వాహనాల యొక్క వేగాన్ని రద్దీని పర్యవేక్షణ చేయడం జరిగింది, పండుగకు వెళ్లే వాహనదారులు




2 లో..

# పదవి వచ్చి పక్షం రోజులైనా..! పవర్ ఎప్పుడు వస్తుందో..?

కొలువుదీరిన కొత్త పాలకవర్గాలకు దక్కని చెక్ పవర్

అధికారుల వద్దే డిజిటల్ కీ

గ్రామ పాలనలో పెరుగుతున్న అధికారుల,ప్రజాప్రతినిధుల మధ్య దూరం

# జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్..

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా పోలీసులు, టోల్‌ప్లాజా మేనేజర్, సిబ్బందితో ట్రాఫిక్ నియంత్రణపై సమీక్షించి పలు సూచలను చేశారు. శనివారం ఉదయం ఓ దశలో చౌటుప్పల్ పట్టణం దాటేందుకే గంట సమయం పట్టింది. టోల్ ప్లాజా వద్ద సంక్రాంతి పర్వదినం కావడంతో తెల్లవారు జాము నుంచే హైద్రాబాద్ వైపు నుంచి విజయవాడ, గుంటూరు వైపు భారీ ఎత్తున వాహనాలను వెల్లడం ఆరంభమయ్యాయి. కొన్ని వాహనాలకు ఫాస్ట్‌ట్యాగ్‌లో సరిపగ్గ డబ్బులు లేక, టోల్ మొరాయించడంతో వాహనాలు టోల్‌గేట్ దాటేందుకు భారీగా సమయం పడుతుంది.

పండుగ కోసం ఆనందంతో బయలుదేరిన ప్రయాణికులంతా రహదారిపై పిల్లలతో నానా ఇక్కట్లకు గురయ్యారు. రాజదాని ప్రాంతం దాటిన తర్వాత భారీ ట్రాఫిక్ ఉడటంతో జాతీయ రహదారిపై ఉన్న ప్రతి హోటల్ వద్ద భారీగా వాహనాలను నిలిపి టిఫిన్స్, భోజనాలు చేసి తిరిగి ప్రయాణం సాగించారు.

మండలంలోని ప్రతి గ్రామ స్టేజి వద్ద, యూ టర్న్ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసులను ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్ పెక్టర్ మన్మదకుమార్, ట్రిఫిక్ సిఐ విజయ్‌కుమార్, పలువురు ఎస్ఐలు, పెద్ద ఎత్తున పోలీసు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చర్యలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

హైదరాబాద్ ,విజయవాడ,జాతీయ రహదారి పై వాహనాల రద్దీ పెరిగింది. శనివారం పెద్ద సంఖ్యలో వివాహనాలు హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళుతున్నాయి. సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైదరాబాదులో నివాసం ఉంటున్న ఆంధ్ర ప్రాంత వాసులంతా తమ స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో సంక్రాంతి పర్వదినాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రాంతంలో నివాసముంటున్న ఆంధ్ర ప్రాంతీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేరుకుంటున్నారు. దీంతో వాహనాల రద్దీ పెరిగింది. ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీస్ శాఖ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్ డైవర్షన్ చేస్తున్నారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించారు. ప్రమాదము చోటుచేసుకునే జంక్షన్లో వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ పికెట్ కూడా ఏర్పాటు చేశారు. టోల్ గేట్స్ వద్ద, జాతీయ రహదారిపై వంతెన నిర్మాణాల సమీపంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉండడంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తున్నారు. హైదరాబాదు నుండి గుంటూరు వెళ్లే వాహనాలను నార్కెట్ పల్లి వద్ద నల్లగొండ మిర్యాలగూడ పిడుగురాళ్ల మీదుగా దారి మళ్లిస్తున్నారు. రాజమండ్రి విశాఖపట్నం వెళ్లే వాహనాలను నకిరేకల్ మీదుగా అరవపల్లి, మరిపెడ బంగ్లా ఖమ్మం మీదుగా మళ్ళిస్తున్నారు. ఈ మార్గంలో సమస్య ఏర్పడితే టేకుమట్ల నుంచి ఖమ్మం జాతీయ రహదారి మీదుగా రాజమండ్రి వైపుకు ట్రాఫిక్ డైవర్షన్ చేస్తున్నారు. హైదరాబాదు నుండి విజయవాడకు సూర్యాపేటకు నేరుగా వచ్చే విధంగా రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఇంతకుముందు ఖమ్మం రహదారి వైపు వెళ్లి యూ టర్ను తీసుకొని సూర్యాపేటకు వచ్చి అక్కడినుండి హైదరాబాదుకి వెళ్లేవారు. ప్రస్తుతము రహదారి నిర్మించి నేరుగా వెళ్లే ఏర్పాటు చేశారు. ఖమ్మం నుండి హైదరాబాదుకు వెళ్లేందుకు చివేముల, ఐలాపురం వద్ద దారి మళ్లించి సూర్యాపేట మీదుగా నేరుగా హైదరాబాద్ వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. సూర్యాపేట జిల్లాలో జాతీయ రహదారి పరిధిలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. ఎక్కడైనా వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోతే వెంటనే చర్యలు తీసుకునేలా ఏర్పాటు చేశారు. సూర్యాపేట రూరల్, సూర్యాపేట పట్టణం, మునగాల, కోదాడ, కోదాడ రూరల్ ఆధ్వర్యంలో పండుగకు ముందు ఆ తర్వాత ఐదు రోజులు సిబ్బంది నిరంతరము ట్రాఫిక్కు పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. క్రేన్లు, అంబులెన్సులు, టోయింగ్ వాహనాలను సిద్ధం చేశారు. నాలుగు హైవే పెట్రోలింగ్ వాహనాలు తిరుగుతూనే ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 63 కిలోమీటర్లు జాతీయ రహదారి 65 ఉంది. ఈ పరిధిలో 10 బ్లాక్ స్పాట్స్ గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో 66 కిలోమీటర్ల పరిధిలో జాతీయ రహదారి ఉంది. 24 బ్లాక్ స్పాట్స్ గుర్తించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 25 కిలోమీటర్లు జాతీయ రహదారి ఉంది. 4 బ్లాక్ స్పాట్స్ గుర్తించి ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ తగిన జాగ్రత్తలు చేపట్టింది. ప్రమాదకర క్రాసింగ్ ల వద్ద కూడా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. సీసీ కెమెరాలు, సైన్ బోర్డులు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. గుంతలు పడిన చోట మరమ్మతులు చేపట్టారు. వేగ నియంత్రణ పాటించేలా పోలీస్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నారు. ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేలా పోలీస్ శాఖ నిఘా ఏర్పాటు చేసింది. సూర్యాపేట మండలం టేకుమట్ల జంక్షన్, పిల్లలమర్రి, ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల, జనగామ క్రాస్ రోడ్, అంజనపురి కాలనీ, అంబేద్కర్ నగర్, జమ్మిగడ్డ క్రాస్ రోడ్ తదితర ప్రాంతాల్లో సూర్యాపేట పోలీసులు ట్రాఫిక్కును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. రాత్రి సమయంలో వాహనదారులు కన్ఫ్యూజ్ కాకుండా ఉండేందుకు సూర్యాపేట పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్డుకు రేడియం తో తెలుపు రంగులు వేశారు. ప్రత్యేక విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు. ఇలాంటి ఇబ్బందులు కలగకుండా క్రాసింగ్లు మూసివేశారు. వాహనదారులు, ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేలా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పోలీస్ శాఖ అధికారులు పకడ్బందీగా ప్రణాళికను రూపొందించి అమలు చేస్తూ చర్యలు తీసుకుంటున్నారు. సంక్రాంతి పండుగకు ఆంధ్ర ప్రాంతానికి వెళ్తున్న ప్రజలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకో వాలని సంక్రాంతి పండుగను అత్యంత ఘనంగా జరుపుకొని తిరిగి సురక్షితంగా వెళ్లాలని కోరుతూ సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పూలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. సూర్యాపేట పట్టణంలో జాతీయ రహదారి 65 పై సంక్రాంతి పండుగకు వెళ్తున్న వాహనాల రద్దీని పరిశీలించి పలు సూచనలు చేశారు. రహదారిపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జాతీయ రహదారి పక్కన ఉన్న గ్రామాల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రోన్ కెమెరాలతో రహదారిపై వాహనాల వేగాన్ని రద్దీని ఎస్పీ నరసింహ పర్యవేక్షి ంచారు. వేగంగా వాహనాలు నడపవద్దని దూర ప్రయాణాలు చేసి అలసిపోయి నిద్రపోతూ వాహనాలు నడపవద్దన్నారు. ప్రాణాల మీదికి కొని తెచ్చుకోవద్దని సూచించారు. చలి, పొగ మంచు ఉండడంతో రాత్రి సమయాల్లో వాహనాలను నడపవద్దన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు అన్నారు. 24 గంటలు పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహించేలా సిఐల పర్యవేక్షణలో జాతీయ రహదారి 65 పై పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద వాహనాలను నిలపకుండా చర్యలు తీసుకున్నారు. రహదారి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన, రాంగ్ రూట్లో వెళ్లిన కేసులు నమోదు చేస్తున్నారు. సంక్రాంతి సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు తీసుకోవాల్సి న జాగ్రత్తలను కూడా పోలీస్ శాఖ అధికారులు సూచించారు. సంక్రాంతికి ప్రత్యేక బస్సులను ఆర్టీసీ అధికారులు నడుపుతున్నారు. రద్దీ కారణంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏడు బస్సు డిపోల పరిధిలో 298 ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. రోజుకు 60 బస్సులో చొప్పున ఈ ప్రత్యేక బస్సులు నడుస్తాయి. ఈనెల 9 నుంచి ప్రారంభమైన ప్రత్యేక బస్సులు 13 వరకు నడుస్తాయి. తిరిగి ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక బస్సులను నడుపుతామని నల్లగొండ రీజియన్ ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ అధికారులు రద్దీ కారణంగా ప్రణాళికాబద్ధంగా ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలను చేపట్టి పకడ్బందీగా అమలు చేస్తున్నారు.

# డ్రోన్ కెమెరాతో హైవేపై నిఘా

(మొదటి పేజీ తరువాయి..)



ప్రజలు సురక్షితంగా గమ్యానికి చేరు కోవాలని సంతో షంగా పండుగ జ రుపుకోవాలని తె లుపుతూ పుష్పాలు అందించి సూచనలు చేశారు. వాహనాల రద్దీని డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రా ప్రాంతానికి వెళ్ళే వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలని అన్నారు. అదికవేగం తో వాహనాలు నడవద్దు, నిద్ర మత్తులో వాహనాలు నడపవద్దు అని అన్నారు, దూర ప్రయాణం వల్ల అలసిపోవడం, నిద్ర మత్తు కారణంగా ప్రమాదాలకు జరిగే అవకాశం ఉన్నది తగు జాగ్రత్తలు పాటించాలి, వాహనాలు కండిషన్ లో ఉండాలి. చలి ప్రభావం, పొగమంచు ఉంటుంది రాత్రి సమయంలో ప్రయాణంలో డ్రైవర్ అప్రమత్తత అవసరం అని కోరినారు. అత్యవసర సమయంలో రహదారుల అధికారులను లేదా డయల్ 100 కు పొన్ చేసి సహాయం పొందాలి. రోడ్డు ప్రక్కన అనధికారికంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు అని విజ్ఞప్తి చేశారు. బారి వాహనాలు ఒక క్రమంలో వెళ్ళాలి, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు అన్నారు. జిల్లా పరిధిలో జాతీయ రహదారి 65 పై విస్తరణ పనులు, మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి కాబట్టి అవసరమైన చోట పోలీసు డైవర్షన్స్ ఏర్పాటు చేసి గమనిక బోర్డులు పెట్టడం జరిగినది వాటిని పాటిస్తూ వాహందారులు నెమ్మదిగా వెళ్లాలి అన్నారు. పండగకు వెళ్లే సమయంలో, తిరుగు ప్రయాణం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత కల్పిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు సంభవించకుండా స్థానిక ప్రజలను అప్రమత్తం చేశామని సూచించారు, రోడ్డు భద్రత కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ట్రాఫిక్ రద్దీని, వాహనాల ను పునరుద్ధరించడం కోసం ముఖ్యమైన మళ్లింపులు చేపట్టడం జరిగినది అన్నారు. హైదరాబాద్ నుండి గుంటూరు వెళ్లేవారు నార్కెట్పల్లి నుండి మిర్యాలగూడ మీదుగా వెళ్లాలని తెలిపారు. రాజమండ్రి, వైజాగ్ వైపు వెళ్లేవారు నకిరేకల్ వద్ద జాతీయ రహదారి వైపు తీసుకుని అర్వపల్లి, బంగ్లా ఖమ్మం మీదుగా వెళ్లాలని. రాజమండ్రి, విజయనగరం, కాకినాడ, వైజాగ్, శ్రీకాకుళం వైపు వెల్లే వాహనాలను టేకుమట్ల వద్ద ఖమ్మం వైపు మల్లించాము అని సూచించారు. ఖమ్మం నుండి సూర్యాపేట వైపుగా హైదరాబాద్ వెళ్లే వాహనాలు చివ్వెంల మండలం వట్టిఖమ్మంపహాడ్ వద్ద సర్వీస్ రోడ్డు నుండి సూర్యాపేట పట్టణం మార్గంలోకి మళ్లించి సూర్యాపేట పట్టణం మీదుగా హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్ళవచ్చు అని సూచించారు. ముఖ్యంగా జాతీయ రహదారి వెంట గల సూర్యాపేట రూరల్, చివ్వెంల, మునగాల, కోదాడ మండలాల పరిధిలో గల గ్రామాల రైతులు, ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్ళేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, తప్పుడు మార్గంలో వాహనాలు, పశువులను తీసుకువెళ్లడం ప్రమాదం అని గమనించాలి అన్నారు. పోలీసు సిబ్బంది రోడ్లపై 24 గంటలు గస్తీ నిర్వహిస్తారు, సి ఐ ల పర్యవేక్షణల పెట్రోలింగ్ నిర్వహిస్తారు, బ్లాక్ స్పాట్స్ వద్ద వాహనాలు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నాం, రహదారి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారు. సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి తప్పుడు మార్గంలో వాహనాలు నడిపినా, రోడ్లపై న్యూసెన్స్ చేసినా, ఎక్కడపడితే అక్కడ వాహనాలు అపినా కేసులు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నిత్యం వాహనాలు తనిఖీ లు చేస్తూ మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్ నిరోధించాలి అని సిబ్బందికి సూచించారు.

# పదవి వచ్చి పక్షం రోజులైనా..! పవర్ ఎప్పుడు వస్తుందో..?

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

గ్రామ స్వరాజ్యానికి ప్రతీకగా చెప్పుకునే గ్రామపంచాయతీలు నేడు అధికారాల లేమితో నిర్వీర్యంగా మారుతున్నాయి. ఇటీవల ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు పదవిలోకి వచ్చి పక్షం రోజులు గడిచినా, గ్రామాభివృద్ధికి కీలకమైన ఆర్థిక అధికారాలు మాత్రం ఇంకా అందని ద్రాక్షగానే ఉన్నాయి. చెక్కులు జారీ చేసే అధికారం కాగితాలపై ఉన్నప్పటికీ, ఆచరణలో మాత్రం డిజిటల్ కీలు, ఆన్‌లైన్ అనుమతులు అధికారుల వద్దే ఉండటంతో ప్రజాప్రతినిధులు చేతులు కట్టుకుని కూర్చోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. గ్రామపంచాయతీ నిధుల నిర్వహణ మొత్తం ఆన్‌లైన్ వ్యవస్థకు మారడంతో, ప్రతి చెల్లింపుకు ‘డిజిటల్ సిగ్నేచర్’, ‘లాగిన్ యాక్సెస్’, ‘పేమెంట్ అప్రూవల్’ తప్పనిసరి అయ్యాయి. ఈ కీలక యాక్సెస్‌లు పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారుల ఆధీనంలో ఉండటంతో, సర్పంచ్‌లు అధికారికంగా ఉన్నా, ఆర్థికంగా అధికారం లేని పరిస్థితి నెలకొంది.

## మౌలిక సదుపాయాల పనులు అటకెక్కిన వైనం...

తాగునీటి మోటార్ల మరమ్మతులు, వీధిదీపాల బల్బుల మార్పు, పారిశుధ్య కార్మికుల వేతనాలు, డ్రైనేజీల శుభ్రత వంటి రోజువారీ అవసరాలకు కూడా చెల్లింపులు నిలిచిపోవడంతో గ్రామాల్లో అసంతృప్తి పెరుగుతోంది. “చిన్న పనికే వేల రూపాయలు అవసరం అవుతున్నాయి. కానీ చెక్ పవర్ లేక పనులు నిలిచిపోతున్నాయి” అని పలువురు సర్పంచ్‌లు వాపోతున్నారు.

ప్రజాప్రతినిధుల మాట వినిపించని వ్యవస్థ....ఎన్నికల సమయంలో గ్రామాభివృద్ధిపై పెద్దఎత్తున హామీలు ఇచ్చిన సర్పంచ్‌లు, ఇప్పుడు ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో చిక్కుకున్నారు. “నిధులు ఉన్నాయి కానీ వాడుకునే అధికారం లేదు. అధికారుల అనుమతి లేకుండా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేం” అన్నది వారి వేదన. అధికారుల వాదన ఏమిటంటే..ఇదే విషయంపై అధికారులను సంప్రదించగా, “కొత్త పాలకవర్గాల బాధ్యతలు పూర్తిగా బదిలీ కావడానికి కొంత సమయం పడుతుంది. సాఫ్ట్‌వేర్ అప్‌డేషన్, ఆడిట్ క్లియరెన్స్ పూర్తయ్యాక డిజిటల్ కీలు అప్పగిస్తాం” అంటూ సమాధానం ఇస్తున్నారు. అయితే ఈ ‘సమయం’ ఎంత వరకు అనే స్పష్టత లేకపోవడమే సమస్యగా మారింది. గ్రామ స్వరాజ్యంపై ప్రశ్నార్థకం73వ రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామపంచాయతీలకు ఆర్థిక, పరిపాలనా అధికారాలు కల్పించాల్సి ఉన్నా, ఆచరణలో మాత్రం అధికారులు ఆధిపత్యం కొనసాగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వికేంద్రీకృత పాలన పేరుతో ఎన్నికలు నిర్వహించి, అధికారాలు ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రభుత్వ జోక్యం అవసరం...

గ్రామాభివృద్ధి వేగం పుంజుకోవాలంటే, ఎన్నికైన సర్పంచ్‌లకు వెంటనే డిజిటల్ సిగ్నేచర్లు, చెక్ పవర్ అప్పగించాలని, అలాగే అధికారుల పాత్రను పర్యవేక్షణ స్థాయికే పరిమితం చేయాలని పలువురు ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయకపోతే, గ్రామ పాలన వ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

# మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం : డిఎస్పి శివరాంరెడ్డి

### మలక ద్రవ్యాలు విక్రయిస్తున్న డాబా యజమాని అరెస్ట్

**చిట్యాల, జనవరి 10, ప్రభాతవార్త** నిషేధిత ఓ పీ ఎం మాదకద్రవ్యాన్ని లారీ డ్రైవర్లకు విక్రయిస్తున్న నిందితున్ని అరెస్టు చేసినట్లు నల్గొండ డీఎస్పీ కే శివరాం రెడ్డి తెలిపారు. శనివారం చిట్యాలలో సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిట్యాల పట్టణ శివారులో జాతీయ రహదారి 65 పై ఉన్న దూన్ పంజాబీ దాబా లో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ కు చెందిన దాబా యజమాని గుర్నిత్ సింగ్ గత కొంతకాలంగా నిషేధిత మాదకద్రవ్యమైన ఒపియం పాపి హస్క్ ఉందని దానిని దాబాలోని కస్టమర్లకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నాడని వచ్చిన సమాచారం మేరకు చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ సిబ్బందితో కలిసి శుక్రవారం రాత్రి సుమారు 10 గంటలకు దాబాకు వెళ్లి యజమాని గుర్నిత్ సింగ్ నిషేధిత ఒపియం పాపి హస్క్ ను వాహనదారులకు విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై మామిడి రవికుమార్ దాబా యజమానిని విచారించగా సులభంగా డబ్బు సంపాదించేందుకు గాను లారీ డ్రైవర్ల నుండి ఒపిఎం పాపి హస్కును ఒక్క కిలో రూ.1800 కొనుగోలు చేసి దానిని తిరిగి కిలో రూ.6000 చొప్పున వాహన దారులకు విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. కొద్దిరోజుల క్రితం 10 కిలోల ఒపియం పాపి హస్క్ కొనుగోలు చేసి అందులో సుమారు ఒక కిలో కస్టమర్లకు విక్రయించి మిగిలిన 9 కిలోల ఒపియం పాపి హస్కును డాబా లోని తన గదిలో దాచి పెట్టినట్లు తెలిపారు. దాబా యజమాని నుండి 54000 రూపాయల నగదు, 9 కిలోల ఒపియం పాపి హస్క్, ఒక స్మార్ట్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నల్గొండ డిఎస్పి కే శివరాంరెడ్డి పర్యవేక్షణలో నార్కెట్పల్లి సీఐ కే నాగరాజు ఆధ్వర్యంలో ఎస్సై ఎం




రవికుమార్, స్టేషన్ సిబ్బంది లు చేసిన పనికి డీఎసీ శివరామ్ రెడ్డి వారిని అభినందించారు. అక్రమ మాలికద్రవ్యాల ను సరఫరా చేసిన అమ్మిన వినియోగించిన ఉపేక్షించేది లేదని అట్టి వారిపై ఉక్కు పాదంతో అంచివేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. గంజాయి సరఫరా అమ్మే వ్యక్తులపైనే కాకుండా సేవించే వ్యక్తుల పైన కూడా చట్టపరమైన శిక్షలు తీసుకుంటామన్నారు. మాదక ద్రవ్యాల ఎవరైనా విక్రయించిన సేవించిన 100 నెంబర్ కు గాని లేదా 8712670266 నెంబర్కు గాని సమాచారం అందించినట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నార్కట్ పల్లి సీఐ కే నాగరాజు, చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్, మునుగోడు ఎస్సై ఇరిగి రవి, సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయిని అక్రమంగా విక్రయిస్తున్న ఇద్దరి నిందితుల అరెస్టు

### నిందితుల నుండి 4.6 కేజీ గంజాయి

### 2 సెల్ ఫోన్లు స్వాధీనం

### డిఎస్పి కె శివరాం రెడ్డి వెల్లడి

**నల్గొండ రూరల్ జనవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాదక ద్రవ్యాలు నిర్మూలనలో భాగంగా నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఎస్సై సైదాబాబు నల్గొండ రూరల్, సీఐ నల్గొండ టూ టౌన్, ఈగల్ ఫోర్సు సిబ్బంది సహకారంతో నల్గొండ మండలం ఆర్లాల బావి గ్రామంలోని ఐటి టవర్ సత్య టీ హబ్ దగ్గర ఉండగా పక్క సమాచారంతో నిందితులైన సయ్యద్ మాజీద్, మహమ్మద్ సోహైల్ అలీ నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 4.6 కేజీల గంజాయి, దాని విలువ సుమారు రూ. 1,1,5000/మరియు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం పట్టుకొని కేసు నమోదు చేయడమైనది. నిందితులైన సయ్యద్ మాజీద్ మొహమ్మద్, సోహైల్ అలీ తమ స్నేహితుల ద్వారా గంజాయి సేవించడం ప్రారంభించారు. ఆ తర్వాత గంజాయి అమ్మడం ద్వారా సులభంగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని భావించి దురాశతో గత నాలుగు నెలల నుండి ఒడిశాలో గంజాయి అమ్మె శివరెడ్డి అనే వ్యక్తితో ఇంస్టాగ్రామ్ ద్వారా పరిచయం చేసుకొని ఇద్దరు పలుమార్లు ఒడిశాకు వెళ్లి గంజాయిని తక్కువ ధరకు అనగా కిలోకు రూ. 3,000/ చొప్పున కొనుగోలు చేసి హైదరాబాద్ కు వచ్చి అట్టి గంజాయిని చిన్నచిన్న




ప్యాకెట్లుగా చేసి ప్యాక్ చేసి అవసరం ఉన్న కస్టమర్లకు ఒక్కొక్క ప్యాకెట్ రూ.500/ ల చొప్పున అధిక ధరకు అమ్మి డబ్బులు సంపాదించేవారు. గత మూడు రోజుల క్రితం వారిద్దరూ హైదరాబాదు నుండి ఒరిస్సా రైలు మార్గం ద్వారా వెళ్లి అక్కడ శివరెడ్డి రూ. 13,500/ చెల్లించి అక్కడ నుండి 4.6 కేజీల గంజాయి కొనుక్కొని గంజాయిని తీసుకొని నిన్న నేరుగా నల్లగొండకు సాయంత్రం ఐదు గంటల సమయంలో వచ్చినారు. తాము తెచ్చిన గంజాయిని నల్గొండ మండలం యువకులు మరియు అవసరం ఉన్నవారికి ఎక్కువ లాభం సంపాదించవచ్చని నల్గొండ మండలం అర్జాలబావి గ్రామ వద్ద ఉన్న ఐటీ టవర్ సత్య టి హబ్ దగ్గర ఉండగా పక్క సమాచారంతో నల్గొండ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు సయ్యద్ మాజీద్, మొహమ్మద్ సోహెల్ అలీ ఇద్దరు స్నేహితులు ఒకే కాలని అఫ్జల్ సాగర్, మల్లేపల్లి, నాంపల్లి, హైదరాబాద్ నందు నివాసం ఉంటున్నారు. ఈ కేసులో నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఎస్సై దొంగరి సైరా బాబు నల్గొండ రూరల్ పోలీస్, సిఐ నల్గొండ టు టౌన్, ఈగల్ ఫోర్స్ మరియు సిబ్బందిని ఎస్పీ అభి నందించారు. వారు మాట్లా డుతూ.. అక్రమ మాదకద్రవ్యాలు సరఫరా చేసిన, అమ్మిన మరియు ఎవరైనా వినియోగించిన వారిని ఉపేక్షించలేదని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కు పాదంతో అణిచి వేస్తామని ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని, యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని గంజాయి సరఫరా చేసే వ్యక్తుల పైనే కాకుండా సేవించే వ్యక్తుల పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. గంజాయి మాదక ద్రవ్యాల విక్రయాలు గురించి గానీ సేవించిన వ్యక్తుల గురించి గానీ ఏ రూపంలో అయినా సరఫరా చేసే వారి గురించి మీకు సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 మరియు 8712670266 ద్వారా లేదా నేరుగా పోలీస్ సిబ్బందికి తెలియజేయవచ్చని అన్నారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, మాదక ద్రవ్యాల నివారణలో ప్రజలు పోలీసు వారికి సహకరించి మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడంలో అందరూ పాలుపంచుకోవాలని సూచించారు.

# గ్రీన్ వుడ్ పాఠశాలలో అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 10, ప్రభాతవార్త :** హుజూర్నగర్ పట్టణంలో గ్రీన్ఉడ్ పాఠశాల లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవం గా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పండ్లు, భోగి మంటలు, ముగ్గుల పోటీలు తదితర కార్యక్రమాలు నిర్వ హించారు. చిన్నారులతో ఏర్పాటు చేసిన రైతు బజారు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం నిర్వహిం చిన విద్యార్థుల సాంస్క ృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టు కున్నాయి. సంక్రాంతి సంబరాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొ ని ఆనందం గా గడిపారు. పాఠశా ల చైర్మన్ తుమ్మా లూర్తు మరెడ్డి మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థు లకు తెలియ జేయాలని రాబోయే తరాలకు వాటిని అందించాలనే ఉద్యేశంతో చదువుతో పాటు అన్ని పండుగలను పాఠశాలలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరిత, కరస్పాండెంట్ కృష్ణారా వు, ప్రిన్సిపాల్ రాజా రెడ్డి, ఉపా ధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# ఇరువురు జూదగాళ్ల బైండోవర్

**నేరేడుచర్ల జనవరి 10 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలానికి చెందిన ఇరువురు పేకాట జూదగాళ్ల ను బైండోవర్ చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపారు. ఎస్ఐ వివరాలు ప్రకారం సత్తు అంజి, మల్ల యేసయ్య లపై గతంలో పేకాట జూదం కేసు నమోదైనట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడిపందాలు నిర్వహించకుండా శనివారం వారిరువురిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సె లింగ్ ఇచ్చారు. ఎవరైనా పేకాట కోడిపందాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 18 న జరిగే సిపిఐ శతాబ్ది సభ విజయవంతం చేయాలి..

### జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి




**హుజూర్ నగర్ టౌన్, జనవరి 10, ప్రభాతవార్త :** ఈనెల 18న ఖమ్మం పట్టణంలో జరిగే సిపిఐ శతాబ్ది భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు సిపిఐ క్యాడర్, సానుభూతిపరులు పూర్తి స్థాయిలో సమాయత్తం కావాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు. శనివారం బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ కార్పొ రేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఐ లౌకిక శక్తులను ఏకం చేసేందుకు ఈ బహిరంగ సభ తోడ్పడుతుంద న్నారు. రైతులు కార్మికులు పేదల సమస్యల పరిష్కారానికి సిపిఐ పార్టీ నాటినుండి నేటి వరకు నిరంతరం ఉద్యమిస్తుందన్నా రు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నీరుగారిచేలా కేంద్ర ప్రభుత్వం మార్పులు చేయడా న్ని తప్పు పట్టారు. అన్ని వర్గాల ప్రజలు ఖమ్మం సభ కు భారీగా హాజరై సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరా రు. కార్యక్రమంలో నాయకురాళ్లు సుందరి పద్మ, బండి ప్రమీల, లలిత, జ్యోతి, హసీనా, రవళి, ఆస్మా, శైలజ, బేబీ, లక్ష్మీ తదిత రులు పాల్గొన్నారు.

# చైనా మంజా దారాలను విక్రయిస్తే కఠిన చర్యలు

### ఎస్ ఐ చలికంటి నరేష్



**గరిడేపల్లి, జనవరి 10, ప్రభాతవార్త :** గాలిపటాలలో చైనా మంజా దారాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గరిడేపల్లి ఎస్ ఐ చలికంటి నరేష్ అన్నారు. శనివారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలోని దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మండల ప్రజలు సంక్రాంతి పండుగ నేపథ్యంలో గాలిపటాలను చైనా మాంజా దారాలతో ఎగరవేయ కూడదన్నారు. మామూలు నూలు దారాలతో ఎగురవేయాలని కోరారు. ప్రభుత్వ ఆంక్షలు ఉల్లంఘించి చైనా మాంజాను విక్రయించిన, కొనుగోలు చేసి ఉపయోగించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని ఎస్ ఐ నరేష్ హెచ్చరించారు.




# అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**నడిగూడెం, జనవరి 10, ప్రభాతవార్త:**



క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ లు అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో కీర్తిశేషులు ఎలుగూరి వెంకటేశ్వర్లు యువసేన ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. క్రీడల నిర్వహణకు ప్రభుత్వము ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా గ్రామీణ క్రీడాకారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రత్నవరం సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, తెల్లబెల్లి ఉప సర్పంచ్ నలమాద వీరబాబు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుదీర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బోళ్ల నర్సి రెడ్డి వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, కాసాని మాదవి గోపినాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు విజయరామారావు, చిలికేశ్వరపు అన్నపూర్ణ, పల్లపు శ్రీను, పాతకోట్ల శ్రీను, శ్రీరాముల శ్రీను, మోలానా, పాతకోట్ల నాగరాజు, దున్నా రవి, కాసాని ఎల్లయ్య, దున్నా గురుమూర్తి, అక్రమ్, రహీమ్, ఎలుగూరి వెంకన్న, నిర్వాహకులు మామిడి రామకృష్ణ, బెల్లంకొండ వేణు, ఎలుగూరి గోపి క్రీడాకారులు పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ముగింపు సభను జయప్రదం చేయాలి.

**కోదాడ జనవరి 10, ప్రభాతవార్త:**




వందేళ్ళ భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల ముగింపు సభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేక శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా ఏఐటియుసి విస్తృత కౌన్సిల్ సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల చరిత్ర గలిగిన ఎర్రజెండా పార్టీ ఈ దేశంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఈ సందర్భంగా ఈనెల 18న ఖమ్మంలో లక్షలాదిమందితో జరిగే ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక పేద ప్రజల పక్షాన 100 సంవత్సరాలుగా పోరాడుతున్న ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని, దేశంలో ఎన్నో సుదీర్ఘ పోరాటాలు ఆందోళనలు నడిపి నేటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ ముగింపు సభను జయప్రదం చేద్దామని ఇంటికో మనిషి ఊరుకో బండి చేయి చేయి కలుపుదాం ఖమ్మం ఖిల్లాకు నడుద్దాం అని వారు కార్మికుల లోకానికి పిలుపునిచ్చారు. వెట్టి చాకిరికి వ్యతిరేకంగా బాంచన్ దొర నుండి బానిస సంకెళ్ల విముక్తికై బందూకులు బట్టి తెలంగాణ సాయుధ పోరాటం ఉవ్వెత్తున నడిపిన ఘనత వందేళ్ళ సిపిఐ దని, అలాంటి చరిత్ర కలిగిన కమ్యూనిస్టు సభను జయప్రదం చేయడం ద్వారా నేటి పెట్టుబడిదారీ పాలకవర్గాలు చెంపపెట్టుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా నాయకులు షేక్ లతీఫ్, త్రిపురం సుధాకర్ రెడ్డి, శ్యామల అశోక్, ఎస్ రాఘవరెడ్డి, ఏ శ్రీనివాస్, ఎస్కె బాబు, రాఘవులు, కర్ల కాంతారావు, జానీ, కొండలు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి ఒకరు మృతి

**మునగాల, జనవరి 10, ప్రభాతవార్త :**



చెరువులో పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నేలమర్రి లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చామకూరి రామాంజనేయులు (45) బహిర్ భూమికి వెళ్లిన క్రమంలో కాలు గారి చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. గ్రామ శివారులో జలగం జీడయ్య యొక్క వ్యవసాయ భూమిలో వరి నారు వేయుటకు కూలికి వెళ్ళిన రామాంజనేయులు బహిర్భూమి పక్కనే ఉన్నటువంటి అక్కచెరువు వద్దకు వెళ్లి కట్ట దిగి లోపలికి వెళ్లి సమయంలో ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. తనతో పాటు వచ్చిన కూలీలు తర్వాత చూసి చెరువుల నుంచి బయటకు తీశారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు సంతానము పెద్ద కుమార్తె వివాహము అయినది. భార్య కుమారుడు కూలి పని చేసుకుని జీవిస్తుంటారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నడిగూడెం, జనవరి 10, ప్రభాత వార్త:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని కోదాడ ఎమ్మెల్యే నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం నడిగూడెం మండలానికి చెందిన 22 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, సర్పంచులు భూతుక్కూరి వెంకటరెడ్డి, దున్నా శ్రీనివాస్, దాట్ల నాగేశ్వరరావు, అట్టూరి పుష్ప, చిర్రా రమ్య, దొడ్డి నరసింహారావు, విమలపంగు సరోజినీ, పాటిబండ్ల రుక్మిణి, కేశగాని సరిత, ఉప సర్పంచ్ నలమాద వీరబాబు ఆర్ ఐ లు గోపాలరావు, మల్సూర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, దేవభత్తిని రమేష్ ప్రసాద్, పాతకొట్ల నాగేశ్వరరావు, వెంకటరెడ్డి అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**నడిగూడెం, జనవరి 10, ప్రభాతవార్త :**

మండలంలోని సిరిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సృజల స్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్ ను శనివారము కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు మినరల్ వాటర్ అందించేందుకుగాను ప్లాంట్ ఏర్పాటు చేసిన సర్పంచి వెంపటి రామారావును ఈ సందర్భంగా అభినందించారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. గ్రామ ప్రజలు మినరల్ వాటర్ ప్లాంట్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరము శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. గోదాదేవి అమ్మవారి ఒడి బియ్యం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకట్ రెడ్డి, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేరు మార్పు సరికాదు

**నడిగూడెం, జనవరి 10, ప్రభాతవార్త**

: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించి విజి రామ్ జి కొత్త పేరు పెట్టి పథకాన్ని రద్దు చేసే కుట్ర ను కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ అన్నారు. 60 శాతం కేంద్ర ప్రభుత్వం 40 నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని మార్పులు చేయడంతో వివిధ రాష్ట్రాలకు పథక నిర్వహణ భారంగా మారుతుందని అన్నారు. యధా ప్రకారంగా పథకాన్ని కొనసాగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా గ్రామీణ కూలీలు పట్టణాలకు వలస పోయే విధంగా కేంద్ర ప్రభుత్వము ఈ పథకంలో మార్పులు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఈనెల 20 నుంచి జిల్లా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. 2025 క్రితం 197 బిల్లును తీసుకురావడం సరైనది కాదన్నారు. జి రామ్ జి పేరు పెట్టేందుకే ఈ బిల్లును తీసుకొచ్చారని విమర్శించారు. పని హక్కు పై బిజెపి ప్రభుత్వము చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు.

## వ్యవసాయ యంత్ర పరికరాలకు నిధులు విడుదల

**నడిగూడెం, జనవరి 10, ప్రభాతవార్త:**

యాంత్రికరణ పథకం కింద రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. దీంతో ప్రభుత్వము సంక్రాంతికి రైతులకు యాంత్రికరణ పరికరాలు పంపిణీ చేసేందుకు సన్న హాలు చేస్తుంది. జిల్లాలో ఈ పథకం కింద 2462 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వము 4.47 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. అర్హుల ఎంపిక ప్రక్రియ గ్రామాల్లో కొనసాగుతుంది. ఆ తర్వాత యంత్ర పరికరాలను రైతులకు అందజేస్తామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. గత ప్రభుత్వము ఈ పథకాన్ని నిలిపివేయడంతో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఈ పథకాన్ని కొనసాగించి రైతులకు యంత్ర పరికరాలను అందజేసేందుకు సన్నాహాలు చేస్తుంది. ఇక రైతులు సొంత ఖర్చులు పెట్టుకొని యంత్ర పరికరాలు కొనుగోలు చేసుకోవాల్సిన అవసరం ఉండదు. స్ట్రా బేలర్లు, మొక్కజొన్న షెల్లర్లు, పవర్ టిల్లర్లు, బ్రష్ కట్టర్, పవర్ విడర్, గట్లు వేసే మిషన్, కల్టివేటర్లు, ఇతర పరికరాలు, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, రోటే వేటర్, పవర్ నాప్సాక్ స్ప్రేయర్ అండ్ పవర్ ఆపరేటర్ స్ప్రేయర్, బ్యాటరీ జమ్యానవల్ పంపులు మంజూరు చేశారు. 5,736 యూనిట్లు మంజూరు కాగా ఇందుకు 4.47 కోట్ల రూపాయలు విడుదల చేశారు. సంక్రాంతి వరకు ఈ పరికరాలను అందజేయనున్నారు. చిన్న సన్న కారు రైతులకు ఈ పథకం ద్వారా ఎంతో ప్రయోజనం కలుగుతుంది. యంత్రాలు వస్తున్నాయని తెలియడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి...

**.. కోదాడ, జనవరి 10, ప్రభాతవార్త:**

కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజవర్గ వ్యాప్తంగా మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యేను నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూల బొకేలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, అందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. నరసింహుల గూడెం గ్రామ సర్పంచ్ కుంచం ఇందిరా, నరసయ్యలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, చిమిర్యాల సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొత్త గురవయ్య, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి సర్పంచులు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో నిడమనూరు ఆదర్శ పాఠశాల ప్రతిబ

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి10**

ఈనెల 7 8 9 తేదీలలో కామారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో నిడమనూరుకు చెందిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఈ పవన్ కుమార్ జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి మరియు కే వెంకట్ సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయిలో రెండో బహుమతి సాధించి కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, గ్రాడియట్స్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి చేతుల మీదుగా బహుమతి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారిని నల్లగొండ జిల్లా విద్యాధికారి బిక్షపతి జిల్లా డిస్టిక్ సైన్స్ ఫెయిర్ ఆఫీసర్



లక్ష్మీ ్రపతి నిడమనూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బూరుగు నిర్మల ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుసైదులు, వెంకటేశ్వర్లు, నరేష్ కుమార్, సంధ్య,చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి



**పెద్దవూర జనవరి 10 ప్రభాతవార్త**

మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన శిరసనగండ్ల నరసింహారావు కుమారుడు కాంట్రాక్టర్ ప్రదీప్ శిరీషల చిన్న కుమార్తె యోషిత లక్ష్మి ్ర అనసూయ జన్మదిన వేడుకలు హైదరాబాదులో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి హాజరై చిన్నారుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, ఉపేందర్ రెడ్డి, పగడాల నాగరాజు, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 10**



ఇటీవలి అనారోగ్యం కారణంగా శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నార్కట్పల్లి మండల మాజీ జడ్పిటిసి,మాజీ సర్పంచ్ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ను నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య శనివారం ఆయన నివాసంలో కలుసుకొని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. సత్తయ్యను పరామర్శించిన వారిలో పసునూరి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, బోయపల్లి శ్రీనివాస్, పుల్లెంల మహేష్,దుబ్బాక శ్రీధర్, పుల్లెంల వెంకట్, నడింపల్లి మహేష్,నడింపల్లి నాగరాజు,బొబ్బలి శ్రవణ్, జెనిగే నాగరాజు, వడ్డేపల్లి నాగరాజు, మట్టిపల్లి రాజు, ఎస్ కే జానీ, నాంపల్లి శ్రీనివాస్, బొబ్బలి గిరి,బొబ్బలి దేవేందర్,మండల,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ టెండర్లలో 65 లక్షలు లాభం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి**

10 శ్రీ పార్వతీజడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెర్వుగట్టు నందు శనివారము రోజున దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణాధికారి బాలకృష్ణ పర్యవేక్షణలో హెచ్1, ఎల్1 టెండర్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయం ముందు నిర్వహించారు. అందులో భాగంగా వివిధ హక్కులను పాఠశాలలు టోల్ గేటు నిర్వహణ చేయు హక్కు గండికోట రాజు,రూ.40,00,116.00,కొబ్బరిచిప్పలు సేకరించుకొను హక్కు వడ్లకొండ పరశురాములురూ.82,66,666.00,టాయిలెట్ బ్లాక్ నిర్వహశ్రీ వాల్మీకి సఫాయి కార్మిక్సంక్షేమ సంఘం 12,75,000.00,కూల్డ్రింక్స్ అమ్ముకొను హక్కు కొండకింది ధనుంజయ రెడ్డిరూ. 18,50,051.00, హెటల్ నిర్వహణ హక్కుఈసరం వంశీ రూ.10,16,000.00,వస్త్రములు సేకరించుకొను హక్కు బి. లింగస్వామి రూ.5,99,999.00, క్యారీబ్యాగులు విక్రయించు హక్కు ఎ. పరుశురాం రూ.4,10,000.00, షాపు నెం.2 నందిసర్కిల్ దగ్గర దయ్యాల శంకర్ రూ.4,55,555.00షాపు నెం.4 నందిసర్కిల్ దగ్గర వంపు అనిత రూ.1,80,500.00,షాపు నెం.5 నందిసర్కిల్ దగ్గర డి. శంకర్ రూ.3,50,000.00,షాపు నెం.6 నందిసర్కిల్ దగ్గర దాసోజు పద్మ రూ.3,75,125.00,ఆవులకు పచ్చిగడ్డి



అమ్ముకొను హక్కు ఆకుల ఉపేందర్రూ.10,25,000.00.పై 12 టెండర్లకు గాను గత సంవత్సరం రూాా 1,21,36,777.00 రాగా ప్రస్తుత సంవత్సరం రూాా 1,87,34,528 లుగా వచ్చినది. ఇది గత సంవత్సరం కంటే రూాా 65,97,751.00లు అధికంగా వచ్చియున్నదని దేవస్థాన కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్జబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, దేవస్థాన ప్రధానార్చకులు శ్రీ పోతులపాటి రామలింగేశ్వర శర్మ, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో ఎం చేసారో చెప్పాలి

**పరకాల జనవరి 10( ప్రభాత వార్త)**

రెండేళ్లలో పరకాల పట్టణానికి రెండేళ్లలో ఏం చేశారో చెప్పాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు ప్రశ్నించారు.శనివారం పరకాల బీజేపీ పట్టణ కార్యాలయంలో అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మాజీ ఎమ్మెల్యే చిరు వ్యాపారుల కోసం కాంప్లెక్స్ నిర్మాణాన్ని ప్రారంభించి మధ్యలోనే వదిలేశారని, ప్రస్తుతం ఎమ్మెల్యే పదవిలో ఉన్న వారు రెండేళ్లు పూర్తయినా దానిపై కనీసం తట్టెడు మట్టికూడా వేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా నష్టపోకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పరకాల బస్టాండ్ ఆవరణలో చిరు వ్యాపారులకు జీవనోపాధి కల్పించేలా నిర్మాణంలో ఉన్న కాంప్లెక్స్ను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బస్టాండ్ పరిసరాల్లో ఇటీవల జరిగిన మహిళ మృతి ఘటన బాధాకరమని, ఇందుకు కారణమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు.



నాగార్జున సాగర్ వార్త

## మంత్రి కోమటిరెడ్డి పై అసత్య ప్రచారాలు తగదు

**గుర్రంపోడు, జనవరి 10 ప్రభాతవార్త**



:తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురించి సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల్లో వస్తున్న వార్తలను మాజీ ఎంపీపీ చలమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి ఖండించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఇలాంటి వార్తలు సృష్టిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.మంత్రి జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన ప్రతిష్టను దెబ్బతీయడానికే కొందరు కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు,రాజకీయ లబ్ధి కోసం చేసే ఇలాంటి అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆమె అన్నారు

## తెలంగాణ రాష్ట్ర జట్టు కెప్టెన్ గా సి.హెచ్ తేజు

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 10:**



జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు హాలియా మున్సిపాలిటీకి చెందిన చింతలచెరువు తేజు తెలంగాణ రాష్ట్ర జట్టు కెప్టెన్ గా ఎంపిక అయ్యాడు. ఈనెల 12 నుండి 16 వరకూ హర్యానా రాష్ట్రం(పానిపట్) లో జరుగు అండర్ 17(ఎస్ జి ఎఫ్)69వ జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలలో పాల్గొని, తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. గత నవంబర్ నెలలో నల్లగొండలో జరిగిన అండర్ 17(ఎస్ జి ఎఫ్) 69వరాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయస్థాయి పోటీలలో ఎంపికైన సందర్భంగా తన ఎంపికకు సహకరించిన నల్లగొండ జిల్లా ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ విమల, సీనియర్ పిడి, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి, బొమ్మపాల గిరిబాబు, తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ ఫుట్ బాల్ అకాడమీ కోచ్ లింగా నాయక్, నల్లగొండ జిల్లా ఫుట్ బాల్ పేరెంట్స్ కమిటీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం తేజు తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ ఫుట్ బాల్ అకాడమీ జనగామ జిల్లా కేంద్రంలో శిక్షణ పొందుతున్నాడు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

**పెద్దవూర జనవరి 10 ప్రభాతవార్త**



మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన శిరసనగండ్ల నరసింహారావు వారి కుమారుడు ప్రముఖ కాంట్రాక్టర్ ప్రదీప్ శిరీషల చిన్న కుమార్తె యోషిత లక్ష్మి ్ర అనసూర్య పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులో నీ వారి నివాసంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతలక్ష్మి ్ర, సరితా దేవి, పవన్, మల్లాది ప్రసాద్, సాయి లత, ప్రవీణ్,వరలక్ష్మి ్రలు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్

**ధర్మసాగర్ జనవరి 9 (ప్రభాతవార్త )**

:గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించి గ్రామ రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలలో రాణించాలనే ఉద్దేశమే సీఎం కప్ లక్షమని ఆ లక్ష ్యంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ ప్రిన్సిపల్ ఫాదర్ ఎర్ర కిరణ్ అన్నారు. గురువారం సీఎం కప్ 2025 రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ వేలేరు మండలంలో ర్యాలీగా నిర్వహించడం జరిగిందితెలిపారు.

# 9నుండి18 వరకు జరిగే జాతీయ ఉద్యమాలను జయప్రదం చేయాలి

**మర్రిగూడ, జనవరి 10: ప్రభాతవా**

జనవరి 9 నుంచి 18 వరకు జరుగనున్న జాతీయ స్థాయి ఉద్యమాలను జయప్రదం చేయాలని సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం మర్రిగూడ మండలం కేబీ పల్లి గ్రామపంచాయతీ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ, లేబర్ కోడ్స్, విబి రామ్‌జీ చట్టం, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సంస్కరణల బిల్లుల రద్దు కోసం జరుగుతున్న దేశవ్యాప్త ఉద్యమంలో కార్మికులు, రైతులు, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, రాష్ట్రాల హక్కులను హరించే విధంగా చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. ఒకవైపు ప్రజా సంక్షేమం పేరుతో



మాటలు చెబుతూనే, మరోవైపు కార్పొరేట్ సంస్థలకు సుమారు 16 లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇచ్చిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ వంటి బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లు, విద్యుత్ సంస్కరణ చట్టం, విత్తన బిల్లు, విబి రామ్‌జీ చట్టం అమలు చేయడం ప్రజల జీవనాధారాలపై దాడి చేయడమేనని తెలిపారు. భీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇవ్వడం, అణు రంగంలో ప్రైవేట్ కంపెనీలకు అవకాశం కల్పించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు కలిసి దశలవారీగా నిర్వహించే ఆందోళన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నెల 19న జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శన, సభకు కార్మికులు, రైతు కూలీలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు మైలారం నరసింహ, పోతరాజు కృష్ణయ్య, కెలాలు నాయక్, సిరిసాల పోచమ్మ, సిరిసాల లక్ష్మయ్య, కందుకూరి సుగుణమ్మ, బూడిది రాములు, మైలారం యాదమ్మ, సిరిసాల రాములమ్మ, గడ్డం పద్మ, బిచ్చల యాదమ్మ, మైలారం లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలి

**నాంపల్లి, ,ప్రభాతవార్త:**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటి సాధనకు కృషి చేయాలని ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ గంధం మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలన్నారు. కళాశాల స్థాయిలో ఇంటర్మీడియట్ దశ కీలకమన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ ఇతర ఉన్నత విద్య ప్రవేశ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న స్తోమత లేని పేద విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయం అందిస్తానన్నారు. ఫౌండేషన్ ద్వారా జిల్లాలోని





పలువురు విద్యార్థులకు మెడిసిన్ చదివేందుకు ఆర్థిక ఉపకార వేతనం అందిస్తున్నట్లు తెలిపారు.

కళాశాలకు వితరణ: నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల కు రూ.40 వేల విలువగల మైక్‌సెట్, సౌండ్‌బాక్స్‌లను ఫౌండేషన్ ద్వారా అందజేశారు. కళాశాలలో నిర్వహించిన రంగోలి పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళాశాలలో బోరు వేయిస్తానని, పేదరికంతోఉన్న విద్యార్థులకు ఉచిత బస్‌పాసులు, పోటీ పరీక్షలకోసం కళాశాల లైబ్రరీకి తగిన పుస్తకాలు వితరణ చేస్తానని తెలిపారు. కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ వినియోగించుకునేందుకు తగిన ఏర్పాట్లను చేస్తానని, ప్రత్యేక గదులను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తదితరులు సర్పంచులు దామెర శోభ సహదేవ్, కదారి శ్రీశైలం యాదవ్, పెరికేటి రమేష్, ఈ ఎల్ బి ఫౌండేషన్ సభ్యులు తల్లోజు ప్రవీణ్ చారి నరేష్ పానగంటి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుంది...

**చింతపల్లి, జనవరి10, ప్రభాతవార్త:**

ఉమ్మాంతలాపల్లి గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం పనిచేస్తుందని సర్పంచ్ వంగాల స్రవంతి రమేష్ పేర్కొన్నారు. శనివారం గ్రామ పంచాయతీలో మొదటి గ్రామ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కంపచెట్ల తొలగింపు, మురికి కాలువలు, వీధి లైట్లు, తదితర పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. స్రవంతి రమేష్ మాట్లాడుతూ లక్ష్మి పెరుమాళ్ళస్వామి దేవాలయంవద్ద పిచ్చిమొక్కలు తొలగింప శామని, కన్నుల పండుగగా నిర్వహించే జాతర సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తునట్టు తెలిపారు. ఈ జాతర



మహోత్సవానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అదేవిదంగా గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ఉమ్మాంతలపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం పనిచేస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, 24 గంటల విద్యుత్తు తదితర కార్యక్రమాలపై దృష్టి సారించనున్నామని తెలిపారు. ఏమైనా గ్రామంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాల న్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు వెళ్లి గ్రామాభివృద్ధికి అంతా కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముదిగొండ మంజుల అలువాల్, వార్డు సభ్యులు ఇంద్రకంటి గోవర్ధనచారి, మోడమోని వెంకటమ్మ, ముదిగొండ ప్రశాంత్, సిగ లాలయ్య, ముదిగొండ ప్రభాకర్, అర్థం యాదయ్య, జబ్బు మధు, శ్రీశైలం, శ్రీకాంత్, రాఘవేందర్, జబ్బు నాగార్జున్, అనిల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హామీ ఇచ్చిన 24 గంటల్లోపే పని పూర్తి చేసిన ఈఎల్వీ భాస్కర్ ఫౌండేషన్

**నాంపల్లి, జనవరి10, ప్రభాతవార్త:**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఈఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఫౌండేషన్ చైర్మన్ ఈఎల్‌వి భాస్కర్‌ను కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తమకు వాటర్ సమస్య ఉందని భాస్కర్ దృష్టికి తీసుకుపోవడంతో వాటర్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. ఇచ్చినమాట ప్రకారం



శనివారం కళాశాలలో బోరు వేయించారు ఈఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ అడిగిన వెంటనే పేద విద్యార్థులకు నేనున్నానంటూ హామీని నిలబెట్టుకున్న ఈఎల్వీ భాస్కర్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిలిజు భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు దామెర సహదేవు, పానగంటి మహేష్‌గౌడ్, తల్లోజు ప్రవీణ్, నలిమెల నరేష్, లింగోటం కళాశాల అధ్యాపకులు మొగుదల నరసింహ, షేక్ జానీ, తదితరులు పాల్గొన్నారు.




## గాంధీజీలో అలరించిన సంక్రాంత్రి సంబరాలు

**నాంపల్లి, జనవరి9, ప్రభాతవార్త:**

నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు, రంగురంగులతో ఆటపాటలతో విద్యార్థుల హరిదాసు వేషధారణలో సంక్రాంతి పండుగకి ఘనంగా స్వాగతం పలికారు. నంతరం ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటి రోజు రంగురంగులతో ఇంటిముందు వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేసి, ోగి మంటలు వెలిగించి ఆ మంటల్లో పిడకలు వేసి, ఆ పిడకల భస్మాన్నీ నుదుట పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, చెడు జ్ఞాపకాలను, ఆ మంటల్లో పిడకలు వేసి, ఆ నీటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు, ఆటపాటలతో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ సంబరాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కోడి ప్రీతి, కోడి శృతి, డైరెక్టర్స్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సామల వెంకటేశం, రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**చండూరు రూరల్, జనవరి10, ప్రభాతవార్త:**

బంగారిగడ్డ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు ప్రభాకర్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. బోయపల్లి పద్మమ్మకు రూ.23,500, సుంకరి కళ్యాణికి రూ. 27,500, పెద్దగోని సిసింద్రీకి రూ.34,000, అనిమల్ల అండాలుకు రూ.34,000, సుంకరి ఎట్టమ్మకు రూ.28,000 మొత్తం రూ1,47,000 విలువగల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి నర్సింహ్మా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి శివనారి, బోయపల్లి సైదులు, పల్లె యాదయ్య, సల్వాది మహేష్, బొడ్డు అంజయ్య, బొడ్డు ముత్తయ్య, ఇరిగి నర్సింహ్మా, సాల్మన్, పెద్దగోని యాదయ్య, నలపరాజు రామస్వామి, ఇరిగి శ్రవణ్, నలపరాజు పరమేష్, నలపరాజు యాదయ్య, కాటేపల్లి శ్రీను, బోయపల్లి లింగయ్య, మాదగోని వెంకటయ్య, కర్నాటి యల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబురాలు



**చండూరు, జనవరి10, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో శనివారం ఘనంగా సంక్రాతి సంబురాలను నిర్వహించారు. విద్యార్థినకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులకు పతంగి పోటీలు నిర్వహించారు.. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ విల్సన్ తెలుగు ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఆనందంగా పాలుపంచుకొన్నారు.

# పాడి రైతుల డైరీ కాదు రాజకీయ డైరీ గా మారిన మదర్ డైరీ..

... పుండొక దగ్గర మందు ఒక దగ్గర పెడుతూ శాశ్వత పరిష్కారానికి తూట్లు..

... దొంగతనం చేస్తూ దొరలా చలామణి అవుతున్న ఎండి బెలిదే కృష్ణ...

.... వాస్తవాలు బయట పడ్డా ఉలుకు పలుకు లేని బాధ్యులు..

.. ఏసీబీ చే విచారణ, ఆస్తులు జప్తు చేసి ఎండి పై కేసు నమోదు,

మదర్ డైరీ ని కాపాడాలని మాజీ చైర్మన్ గుడిపాటి డిమాండ్..

.. ముఖ్యమంత్రిని కలిసి ఆధారాలతో వాస్తవాలు వివరిస్తానన్న మధుసూదన్ రెడ్డి......

**రాజాపేట, జనవరి 10, ప్రభాతవా**

ఈనెల 8వ తేదీన మదర్ డైరీలో ఒకే రోజు మూడు సమావేశాలు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసి కొందరు మెజారిటీ డైరెక్టర్లు తమ పంతాన్ని నెగ్గించుకున్నారు. మదర్ డైరీ అప్పులు నష్టాలు, కష్టాల ఊబిలోకి పూర్తిగా కోరుకుపోయేందుకు ప్రధాన కారకుడైన పాడి రైతుల ఉసురుపోసుకుంటున్న ఎండి కృష్ణ పై చర్యలు తీసుకోకపోగా పుండొక దగ్గర మందు ఒక దగ్గర అన్న చందంగా పాలకవర్గం వ్యవహారం హాస్యాస్పదంగా ఉంది. 200 కోట్ల రూపాయలకు పడగలెత్తిన అక్రమార్కుడు యండి కృష్ణ పై వెంటనే కేసులు నమోదు చేసి నిధులు రికవరీ చేసి అరెస్టు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. మాజీ మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం ఎండి కృష్ణ క్షమించరాని ఘోరాలు చేసినట్లు అర్థమవుతుంది. డైరీ ఆర్థికంగా దివాలా తీయడంలో ఆడిటర్లు బ్యాంకు మేనేజర్ల పాత్ర ఉందని ఎన్డిపి మదర్ డైరీని అప్పగించే విషయంలో డైరెక్టర్లు ఎండి కృష్ణ వాస్తవాలకు విరుద్ధంగా ప్రవర్తించారన్నారు. ఎండిని తొలగించాలని మండలి చైర్మన్



చెప్పినప్పటికీ డైరెక్టర్లు ఒప్పుకోలేదని ఎండి తొలగింపు తీర్మానానికి విరుద్ధంగా మరొక తీర్మానాన్ని చేపట్టినట్లు వివరించారు. బోగస్ ఆడిట్ రిపోర్టు తయారుచేసి 46 కోట్ల రూపాయల నష్టంలో ఉన్న సంస్థను 14 కోట్ల రూపాయలకు తగ్గించి బ్యాంకును మోసం చేశారని గుడిపాటి అన్నారు. వెన్న డిస్ట్రిబ్యూటర్ తో రహస్య ఒప్పందం చేసుకొని కొత్త డీల్ కుదుర్చుకున్నట్లు ఆరోపించారు. అంతులేని ఎండి కృష్ణ అక్రమాలకు పాలకవర్గంలోని కొందరి డైరెక్టర్ల మద్దతు బలంగా ఉందని మాల్ మల్లేపల్లి కందుకూరు చిల్లింగ్ సెంటర్లలో పాలను కల్తీ చేసిన సంఘటనలో సదరు కృష్ణ పై కూడా ఎస్వోటీ పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. సీనియర్లను పక్కకు పెట్టి అడ్డదారిలో ఎండి పదోన్నతి పొందినట్లు, పాలకవర్గం తీర్మానం కాపీని ట్యాంపరింగ్ చేసి లీటరుకు రెండు రూపాయలు ఎక్కువ వసూలు చేసి నలుగురు డిస్ట్రిబ్యూటర్ల నుండి ప్రతినెలా లక్షల సొమ్ము కాజేసినట్లు విచారణ కమిటీని కూడా పక్క తోవ పట్టించారన్నారు. చైర్మన్ కు సంబంధం లేకుండా అప్పట్లో పాల ట్యాంకర్ల కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడినట్లు గుడిపాటి వివరించారు. నష్టాలకు ఇన్కమ్ టాక్స్ చెల్లించిన విషయాన్ని వివరిస్తూ పాలకవర్గం పైన చీటింగ్ కేసు నమోదు చేస్తామని బ్యాంకర్లు హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. నష్టాల ను లాభాలుగా చూపి ఒకే జనరల్ బాడీ తీర్మానంలో డైరెక్టర్లు వింతగా వ్యవహరించినట్లు ఆయన లెక్కలతో సహా వివరించారు. సమస్యల శాశ్వత పరిష్కారానికి మార్గాలు వెతకకుండా ఒకే రోజు మూడు రకాల సమావేశాలను ఏర్పాటు చేయడం పట్ల మెజారిటీ డైరెక్టర్ల అత్యుత్సాహం ఎం డి కృష్ణ మద్దతు కనిపిస్తోంది.

## గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది నిర్లక్ష్యం



**తుర్కపల్లి ,జనవరి 10 ప్రభాతవార్త**

అర్ధరాత్రి పురిటి నొప్పులతో తల్లడిస్తూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ఓ మహిళకు తీవ్ర నిరాశ ఎదురైంది. వివరాల్లోకి వెళ్తే తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బండారి సద్గుణ అనే గర్భిణి శుక్రవారం అర్ధరాత్రి సమయంలో నొప్పులు ఎక్కువ అవడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి అక్కడ డోర్ బంద్ చేసి ఉందని, ఏ ఒక్క వైద్యులు అందుబాటులో లేరని, సిబ్బంది పట్టించుకోలేదని గర్భిణీ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఉన్న వారికే ఇలా ఉంటే మారుమూల గ్రామాల ప్రజలకు ఎలాంటి పరిస్థితి ఉందోనని ప్రజలు మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్, అధికారులు హాస్పిటల్ పై దృష్టి సారించి మండల ప్రజలకు అందుబాటులో 24 గంటల వైద్య సేవలు అందేలా చూడాలని హాస్పిటల్ స్థితిగతులపై ఎంక్వైరీ చేసి బాధ్యతారహితంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు

### చల్లూరు అక్రమ క్రషర్ వ్యవహారంపై అధికారులు మౌనం వీడాలి

### ప్రభుత్వానికి కోట్ల రూపాయలు నష్టం జరుగుతుండగా

### స్పందన లేకపోవడం పట్ల అనుమానం

**.. రాజపేట, జనవరి 10 ప్రభాతవా**

రాజాపేట మండలం చెల్లూరు రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 322/4 లోని శ్రీని డెవలపర్స్ అక్రమ క్రషర్ పై అధికారులు మౌనం పాటించడం పట్ల రైతులకు ప్రజలకు అనుమానాలు వస్తున్నాయి. కోట్ల రూపాయల మైనింగ్ సంపద అక్రమంగా తరలిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సంబంధిత శాఖల అనుమతులు లేకున్నప్పటికీ దొంగ పనులు దర్జాగా కొనసాగిస్తూ నెలకు సుమారు 6 కోట్ల రూపాయలు సంవత్సరానికి 72 కోట్ల రూపాయలు తెలివైన ప్రభుత్వ సంపద దోచుకుంటున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం పట్ల బహిరంగంగా విమర్శిస్తున్నారు. గ్రామపంచాయతీ అనుమతి లేదని గత సంవత్సరం డిసెంబర్ 4వ తేదీన రెవెన్యూ శాఖ తరపున ఎలాంటి అనుమతులు లేవని గత సంవత్సరం నవంబర్ 11వ తేదీన సంబంధిత అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చిన విషయాన్ని కూడా ప్రభుత్వ దృష్టికి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అక్రమ రవాణా ఆగడం లేదు. వెంటనే స్పందించి అక్రమార్కుల నుండి ప్రజల ధనాన్ని రికవరీ చేసి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**ఆలేరు, జనవరి 10,ప్రభాతవార్త:**

విద్యార్థులు మంచిగా చదువుకొని రాబోవు కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు నోముల భారతమ్మ, వడ్డేమాన్ రాణి లు అన్నారు శనివారం ఆలేరు ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని విఆర్ జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా ముగ్గుల పోటీల న్యాయ నిర్ణీతగా వ్యవ హరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో ఆత్మవిశ్వాసంతో



చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని ప్రస్తుతం ఉన్న ఇంటర్నెట్ విద్యను ఉపయోగపడేలా వినియోగించు కోవాలని రానున్న కాలంలో మహిళలే ఎక్కువ ఉద్యోగాలు సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప, ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్షులు పుట్టల సాగర్, కార్యదర్శి కాసుల నరేష్, ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్, సభ్యులు కంతి రాజ్ కుమార్, కళాశాల అధ్యాపకులు ఉప్పలి రాజు, పరుశరాములు, మానస, మధుసూధన్, కమలాకర్, సునంద, వీరచారీ, ఉప్పాచారీ, క్రిష్ణ కుమార్,రమేష్, , ఇందిర, జాస్మిన్, సుబాష్ సింధు, నర్మద ముగ్గులు వేసిన విద్యార్థినులు పబ్బోజు మమత ,జంగ ప్రవళిక ఆలేటి రంజిత కొండోజు శృతి మీడిదొడ్డి భార్గవి కొమ్మరాజుల దీక్షిత పర్రె ప్రణీత శ్యామల సౌమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రాయికుంట పల్లి గ్రామంలో రేషన్ దుకాణం ప్రారంభం

**మోటకొండూర్, జనవరి 10, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ద్వారా పేద ప్రజలకు అందిస్తు న్నటువంటి రేషన్ దుకాణంలో స న్నబి య్యం పంపిణీ కార్యక్ర మంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య సహకారం తో ఇచ్చిన మాట ప్రకారం 12 వ వార్డు లో రేషన్ సబ్ సెంటర్ రేషన్ దుకాణం ను సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ శనివారం రాయికుంట పల్లి గ్రామంలో ప్రారం భం చేసి గ్రామ ప్రజలకు



రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం శనివా రం పంపిణీ చేశారు. అక్కడ గ్రామ ప్రజలు అందరూ సంతోషం వ్యక్తం చేసి ధన్య వాదాలు తెలియ జేశారు. అదేవిధంగా సబ్ సెంటర్ రేషన్ షాప్ ను రాయికుం టపల్లి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అడగగానే మా పై నమ్మకం ఉంచి అమలు చేసినటు వంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనస భ్యులు బీర్ల ఐలయ్య కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపా రు . మాకు సహకరించి నటువంటి అధికారు లకు ధన్యవాదాలు తెలిపారు.సహకరిం చినటువంటి సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ కు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికారులు రేషన్ డీలర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

**తుర్కపల్లి , ప్రభాతవార్త** జేతురామ్ తండా, మోతీరాం తండా గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచులు భూక్య సంతోష్ కుమార్ నాయక్,ధరావత్ కమ్లి లు కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ అవకాశాన్ని గొర్రెల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ మందుల వల్ల గొర్రెలలో అంతర్పరాన్న జీవులు నశించి, అధిక బరువు ,వ్యాధి నిరోధక శక్తి ,పునరుత్పత్తి సామర్థం పెరుగుతుందని అన్నారు.

## డ్రగ్స్, గంజాయిపై కళాబృందంచే అవగాహన

**తుర్కపల్లి, జనవరి 10 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే పాటల, నాటికల రూపంలో అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అలవాట్లు పడి యువత జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అట్టివారు ఈ కళాజాతను చూసి మార్పు తెచ్చుకోవాలని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులకు వాడే మాంజా వాడడం వల్ల ప్రాణనష్టం జరుగుతుందని అది గ్రహించి ప్రజలు మాంజాను నిషేధించాలని కోరారు. పండుగను సంతోషంగా జరుపుకోవాలని, కానీ విషాదం దారి తీయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు ఎండీ జహంగీర్, గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘనంగా వేణుగోపాలస్వామి మాస కల్యాణం

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 10



నార్కెట్పల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ శ్రీ వారిజాల వేణు గోపాలస్వామి మాస కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్స వంలో భాగంగా స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి కళ్యాణ ఘట్టాలను భక్తులకు వివరిస్తూ అర్చకులు ఆధ్యంతం ఆధ్యాత్మిక భావనతో వేద మంత్రోచ్చరణల మధ్య స్వామి వారి కల్యాణోత్సవాన్ని ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు కారం పూడి కృష్ణమాచార్యులు వేణచార్యులు, ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన బిళ్ళ కంటి శ్రీకాంత్ గీత దంపతులు నిర్వహించారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజు ఉదయం స్వామివారికి అమ్మవారికి తిరుప్పావై సేవ నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ధనుర్మాసలో చివరి శుక్రవారం కాగా 108 పసుపు గౌరమ్మలతో ప్రత్యేకంగా పూజలు చేసి మహిళలందరూ కుంకుమార్చన లో పాల్గొన్నారు. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా నేడు ఆలయంలో కూడారై ఉత్సవం నిర్వహించనున్నందున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులు కోరారు. కార్య క్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామస్తులు యాద వెంకన్న సునీత, దోసపాటి విష్ణుమూర్తి. దోసపాటి రఘు, కోటయ్య,బండారు రమేష్, నల్లగొండ శ్రీనివాసులు, సామ కొండల్ రెడ్డి, ఐత రాజు రమేష్, కొప్పు నరసింహ, బెల్లీ దశరథ, పసునూరి దయాకర్, పబ్బతి శేఖర్, కర్నాటి శీను రమాదేవి, బూరుగు జనార్ధన్, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ట్రాఫిక్ జామ్ కాకుండా అప్రమత్తంగా ఉండాలి

: ఎస్ పి శరత్ చంద్ర పవర్



**చిట్యాల, జనవరి 10, ప్రభాతవార్త** సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణికులకు ఎలాంటి ట్రాఫిక్ జాములు కాకుండా పోలీసు లు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ సూచించారు. శనివారం పట్టణంలోని జాతీయ రహదారిపై ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పరిశీలించారు. స్థానిక పోలీసులకు సూచనలు చేశారు. డీఎస్పీ శివరామిరెడ్డి, సి ఐ కే నాగరాజు ఎస్ ఐ రవికుమార్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఉషయ్య జన్మదిన వేడుకలు

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 10



నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. నార్కెట్పల్లి మండల కేంద్రంలోని శబరి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో మున్ముందు మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని నిత్యం ప్రజాసేవ చేసే వ్యక్తికి పార్టీలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పుట్టినరోజు సందర్భంగా ఉదయాన్నే ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతి జడల



రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజ, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. ఆయన జన్మదిన వేడుకలకు జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండలంలోని వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షునిగా మండలంలోని ప్రతి గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలను పొందిన ఉషయ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టి అందరికీ సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు.

## గర్భాలయానికి గ్రిల్స్ బహుకరణ

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 10



పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీవారిజాల వేణు గోపాలస్వామి దేవాలయంలో స్వామివారి గర్భాలయానికి ఎస్ ఎస్ గ్రిల్స్ గేటును చేయించి అందించారు. నార్కెట్ పల్లి గ్రామానికి చెందిన పసునూరి శ్రీహరి రాములమ్మ జ్ఞాపకార్థం వారి నాలుగవ కుమార్తె కీ. శే. తల్లం మధుసూదన్ భార్య తల్లం శారద స్వామివారి గర్భాలయ ద్వారానికి ఎస్ ఎస్ గ్రిల్స్ గేటును చేయించి అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన ఆమెకు ఆమె కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అర్చకులు వేదాశిస్సులు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ దోసపాటి ప్రసాద్,కమిటీ సభ్యులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి ఈ విధంగానే సహకరించాలని కోరారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

## డీఎస్పీ శ్రీనివాసరావు

డిండి, జనవరి 10, ప్రభాతవార్త,



కొత్తగా ఎన్నికైన సర్పంచులకు శనివారం రోజున మండల కేంద్రంలోని ఎలకుర్తి జైపాల్ గార్డెన్ యందు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతలకు సహకరించాలని, గ్రామంలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా చూడాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా ఉండేందుకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ, పీసీలు హుస్సేన్, వెంకటేష్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ క్యాన్సర్

## సింగం నాగరాజుకు ఆర్థిక.....

నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 10

నల్లగొండ జిల్లా. నిడమనూరు మండలం. ఎర్రబెల్లి గ్రామానికి చెందిన సింగం నాగరాజు బ్రెయిన్ క్యాన్సర్ తో బాధపడుతూ నల్లగొండ లోని ఐకాన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. అప్పన్న హస్తం కోసం మన ఆపద్బాంధవ్ ఫౌండేషన్ వారిని సహాయం కోరగా ఆపద్బాంధవ్ ఫౌండేషన్ టీం సభ్యులు వెంటనే స్పందించి ఆపద్బాంధవ్ ఫౌండేషన్ 200/ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ ద్వారా ఫండ్స్ కలెక్ట్ చేసి ఈ రోజు నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు, చేతుల మీదగా ఆ బాధిత కుటుంబానికి 37,300/ రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆపద్బాంధవ్ ఫౌండేషన్ అధ్యక్షులు పంజాల శశి కుమార్, ఉపాధ్యక్షులు పొట్టపొంగ గణేష్ ( సంజు ), జక్కల స్వప్న, దూదిమెట్ల సాయి కుమార్, రామోజీ శ్రీకాంత్, బాజా అరుణ్, చిలుక వెంకట్, మేడి సురేష్, మేడి హరికృష్ణ, మరపాక రిషి, భీమనపల్లి శ్రీకాంత్, కట్టెబోయిన శివకుమార్ యాదవ్, జక్కల జానీ తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## హంగర్ సర్వీస్ వీక్

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 10



లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ని హంగర్ సర్వీస్ వీక్ సందర్భంగా నార్కట్ పల్లి మండలం చెర్వుగట్టు గ్రామం లో శుక్రవారం రోజున వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య వయో వృద్ధుల కేంద్రంలో అధ్యక్షులు రంగాశేఖర్,గౌరవ అధ్యక్షులు మీలా సోమయ్యల ఆధ్వర్యములో లైన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సభ్యులు 50 మందికి అన్నదాన కార్యక్రమము నిర్వ హించారు. ఈకార్య క్రమములో క్లబ్ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ కల్లూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్,సభ్యులు కడారు మల్లికార్జున, బొడ్డుపల్లి వెంకన్న, గోషిక ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

అడ్డగూడూరు, జనవరి 10 ప్రభాతవార్త:

అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం గ్రామంలో శనివారం శ్రీశాంత్ అంబులెన్స్ ప్రొప్రైటర్ చుక్క సందీప్ గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు రూ.12 వేల విలువ గల క్రీడా దుస్తులను పంపించారు. ఈ సందర్భంగా పంపిణీ చేసిన దుస్తులను గ్రామ సర్పంచ్ చుక్క బాబు క్రీడాకారులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ చుక్క బాబు మాట్లాడుతూ, యువత క్రీడల వైపు దృష్టి సారిస్తే ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ పెరుగుతుందని అన్నారు. క్రీడలు యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచుతాయని, గ్రామ స్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు



ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంపాల రజితనర్సి రెడ్డి, వార్డు సభ్యులు గుగ్గిళ్ళ భరత్, జక్కుల మదన్మోహన్, జక్కుల వినయ్,రోహిత్, రాంబాబు, విశాల్, రాఘూర్, జగదీష్, జగన్, చంద్రశేఖర్, ఏలెందర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# రాక్‌వుడ్స్ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి వేడుకలు



బీబీనగర్, జనవరి 10 ప్రభాతవార్త:

మండల పరిధిలో ని రాక్‌వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులు, నిర్వాహకుల సమక్షంలో సంప్రదాయ వైభవంతో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థుల్లో నాటే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు ఎంతో ఉత్సాహంగా సాగాయి.వేడుకలలో భాగంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేయగా, గ్రామీణ జీవన శైలి, పౌరాణిక ఘట్టాలు ప్రతిబింబించే బొమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు రంగురంగుల రంగోలి పోటీల్లో పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు.సంక్రాంతి ప్రత్యేక ఆకర్షణ అయిన భోగి పళ్ళు కార్యక్రమంను చిన్నారుల కోసం సంప్రదాయ పద్ధతిలో నిర్వహించగా, చిన్నారుల ఆనందోత్సాహాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. అనంతరం విద్యార్థుల కోసం గాలిపటాల ఎగరేయడం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో పాఠశాల చైర్మన్ రమణాయుడు, సీఈఓ శుభ్రమణ్యం, ప్రిన్సిపల్ శ్రీరంజని పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సంప్రదాయ పండుగల ద్వారా మన సంస్కృతి గొప్పతనాన్ని తెలుసుకోవాలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని వారు పేర్కొన్నారు.ఈ సంక్రాంతి వేడుకలు విద్యార్థుల్లో సంస్కృతీ అవగాహనను పెంపొందించడమే కాకుండా, ఆనందం, ఐక్యత భావాలను మరింత బలపరిచాయని పాఠశాల యాజమాన్యం తెలియజేసింది.

# మహర్షి పాఠశాల లో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు

బీబీనగర్, జనవరి 10 ప్రభాతవార్త:

మండలంలోని వెంకిర్యాల గ్రామంలోని మహర్షి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే ఈ పండుగను పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. విద్యార్థులకు మన సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ వేడుకల్లో చిన్నారులు గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించేలా సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయారు. భోగి మంటలు, హరిదాసుల కీర్తనలతో పాఠశాల ఆవరణమంతా ఒక మినీ పల్లెటూరు తలపించింది. అమరాన్ని తాకిన ఈ సంబురాలు విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. కరస్పాండెంట్



ప్రిన్సిపాల్ కొండూరి మల్లేష్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి ఉపాధ్యాయులు శ్రీహరి రాజు, బాబురావు, స్వాతి, ప్రవళిక, యాదగిరి, సంపత్ కుమార్, విక్టోరియా, సునీత, భవాని, అర్చన, మోనికలు, కళావతి, స్వప్న, సబేరా, రవళి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

బీబీనగర్, జనవరి 10 ప్రభాతవార్త

:గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్, గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్ వార్డు సభ్యులతో కలిసి శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు. కొండమడుగు గ్రామ అభివృద్ధి కోసం సహకరించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు తన సహకారం కృషి ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం



ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కొండమడుగు గ్రామ అభివృద్ధి కోసం సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మహంకాళి చికిత్స కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు పెంట బోయిన భాను శ్రీ వేణు, మంద భాస్కర్, కడెం వెంకటేష్, కడెం సంపూర్ణ కిరణ్ కుమార్, నాయకులు మాధవులు, ఎండి అఫ్రోజ్, దేశం విజయ్ గౌడ్ తోట మహేష్ లు ఉన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ఆత్మకూరు (ఎం) జనవరి 10 ప్రభాతవార్త:

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు క్యాకుంట్ల ఉపేందర్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, బీర్ల ఫౌండేషన్ కోఆర్డినేటర్ బత్తిని ఉప్పలయ్య గౌడ్ పాల్గొన్నారు.అలాగే సర్పంచులు సోలిపురం ఎల్లా రెడ్డి, పన్నాల సత్తి రెడ్డి, చిన్నం బీరప్ప, ఇంద్రాల అంజయ్య, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మంత్రి కోమటిరెడ్డి పై అసత్య ప్రచారాలు తగదు

గుర్రంపోడు, జనవరి 10 ప్రభాతవార్త

:తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురించి సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల్లో వస్తున్న వార్తలను మాజీ ఎంపీపీ చలమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి ఖండించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఇలాంటి వార్తలు సృష్టిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.మంత్రి జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన ప్రతిష్టను దెబ్బతీయడానికే కొందరు కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు,రాజకీయ లబ్ధి కోసం చేసే ఇలాంటి అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆమె అన్నారు




# రాముని గుట్ట భూమి ని తేల్చాలి

సూర్య ప్రకాష్ రెడ్డి

బొమ్మలరామారం జనవరి 10 ప్రభాతవార్త:



మండలంలోని మాచనపల్లి గ్రామ పరిధిలో ఉన్న రాముని గుట్ట భూమిని తేల్చాలని మాచనపల్లి గ్రామ సర్పంచ్ దాసరి సూర్యప్రకాశ్ రెడ్డి శనివారం తాసిల్దార్ శ్రీనివాస్ రావు కు వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నిత్యం పూజలు అందుకుంటూ భవాని రామలింగేశ్వర స్వామి పేరుగాంచిన అరుదైన దేవాలయం అని గుట్టకు రాముని గుట్టగా పేరు గాంచిందని అలాంటి గుట్ట సర్వేనెంబర్ 904 లో ఉందని రాముని గుట్టకు దేవుని పేరుపై ఉన్న భూమిని ఎండోమెంట్ చట్టం సెక్షన్ 43 ప్రకారం భూమి ఎంత ఉందో కొలిచి హద్దురాల ఏర్పాటు చేసి ఫైనల్ స్కెచ్ గీయాలని. ఎండోమెంట్ శాఖ వారు ఇట్టి దేవాలయాన్ని ఎండోమెంట్లో చేర్చుకోవడానికి కావలసిన విలేజ్ మ్యాప్ ఎఫ్ఎంబి స్కెచ్ మొత్తం భూమి వివరాలు ఇవ్వాలని ఇవ్వాలని ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశామని అని తెలిపారు.... ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నార్లు

# రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న ఎస్ఐ బుగ్గ శ్రీశైలం

బొమ్మలరామారం జనవరి 10 ప్రభాతవార్త



: మండలంలోని మాచనపల్లి గ్రామంలో స్వయంభుగా వెలిసిన రాముని గుట్టపై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామిని స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మాచనపల్లి గ్రామ సర్పంచ్ దాసరి సూర్యప్రకాష్ రెడ్డి స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం తో పాటు కుటుంబ సమేతంగా పూజలో పాల్గొని అనంతరం ఎస్సైని ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ స్వయంభుగా వెలసిన రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు భక్తులు దర్శించుకుంటే ఏ కోరికైనా తీరుతుందని త్వరలోనే స్వామివారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు... ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పిల్లలమర్రి లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

సూర్యాపేట, జనవరి10, ప్రభాతవార్త

:మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి లో వికాస తరంగిణి, చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవస్థానం సారథ్యంలో ఉచిత గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ మహిళా ఆరోగ్య శిబిరం శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారుగా 120 మందికి స్క్రీనింగ్ టెస్ట్ చేసి 12 మందిలో డాక్టర్ సోఫా సింగ్ ఆధ్వర్యంలో లక్షణాలు గుర్తించి చక్రపాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మందులు అందజేశారు. కార్యక్రమం లో దేవాలయ కమిటీ చైర్మన్ రాజబాబు రెడ్డి, పద్మా రెడ్డి తాటికొండ, స్క్రీనింగ్ టెస్ట్ టెక్నీషియన్ పద్మ కందిమల్ల, ఓపి సిస్టర్ పద్మ పంటపగడ, మెడిసిన్ రమారెడ్డి, రిక్రూట్మెంట్ అరుణ రెడ్డి, టెక్నీషియన్ మధుమితారెడ్డి, జెట్టి జ్యోతి,గవ్వ సునీత, గవ్వ ఉమా, శ్రీదేవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.




# భద్రత ప్రాణాలను కాపాడుతుంది

**మాడుగులపల్లి, జనవరి 10ప్రభాతవార్త**

37 వ, జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా, మండల కేంద్రంలో నీ, అద్దంకి, నార్కట్ పల్లి రాష్ట్ర రహదారి పై, టోల్ ప్లాజా వద్ద, రోడ్డు భద్రతా సిబ్బంది, మాడుగులపల్లి పోలీసులు వాహన దారులకు, రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఎస్ ఐ క్రిష్ణయ్య మాట్లాడుతూ, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ లేకుండా వాహనం నడపవద్దని, కారు నడిపే వారు తప్పక సీటు బెల్ట్ ధరించాలని,రోడ్డు దాటే క్రమంలో సురక్షి త ప్రదేశాన్ని ఎంచుకోవాలని, మద్యం సేవించి వాహనం నడపవద్దని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని, నిరక్ష్యంగా ఓవర్ టేక్ చేయవద్దని. ఈ సూచనలు తప్పక పాటించినట్లయితే, ప్రమాదాల భారిన పడకుండా వాహన దారులు సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని. ప్రతి ఒక్కరు జాగ్రత్త లు



పాటించాలని,మన భద్రతే, మన ప్రాణాలను కాపాడుతుందని. టోల్ ప్లాజా వద్ద వాహన దారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో, టోల్ ప్లాజా మేనేజర్ వెంకటేశ్వర్లు, మాడుగులపల్లి పోలీసులు టోల్ సిబ్బంది తదితరులున్నారు.

# ప్రాణరక్షణతో పాటు కుటుంబానికి భరోసా

**హెల్మెట్ .. నో హెల్మెట్ నో పెట్రోల్ కార్యక్రమం లో ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్యే బిఎల్ఆర్**



**మిర్యాలగూడ, జనవరి 10 ప్రభాతవార్త**

హెల్మెట్ ధరించి బైక్ పై ప్రయాణించడం వలన తన ప్రాణాలకు రక్షణ తో పాటు కుటుంబానికి భరోసా పెరుగుతుందని నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి తో కలిసి నో హెల్మెట్ నో పెట్రోల్ అవగాహన సదస్సు లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రదానంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదం బారిన పడినప్పుడు అత్యధిక వాహనదారులు తలలు పగిలి మృతి చెందినట్లు నివేదికలు సూచిస్తున్నట్లు తెలిపారు. బైక్ నడిపే వారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, తద్వారా వారి ప్రాణాలు సురక్షి తంగా ఉంటాయన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలనే సదుద్దేశంతో నో హెల్మెట్ నో పెట్రోల్ కార్యక్రమం చేపట్టామని, వాహన దారులు హెల్మెట్ ధరించి పెట్రోల్ పొందాలని కోరారు. హెల్మెట్ లేని వారికి పెట్రోల్ పోయకుండా పకడ్బందీగా కట్టడి చేయడం జరుగుతుందని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకో బడుతాయని అన్నారు. అనంతరంమిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, డీఎస్పీ రాజశేఖర్ రాజులు పాల్గొని సుమారు 500 మంది ద్విచక్ర వాహనదారులకు బీ ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత హెల్మెట్లు పంపిణీ చేసి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐలు జెట్టి సోమ నరసయ్య, నాగభూషణరావు పీఎండి ప్రసాద్, ఎస్ఐలు రాంబాబు, ఎం లక్ష్మయ్య, కృష్ణయ్య, బిక్షమయ్య, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ చల్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్ ,తాజా మాజీ కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్, చల్ల నాగమ్మ వెంకన్న యాదవ్, నాయకులు చిలుకూరి బాలు, పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, ఆంగోతు చక్రి నాయక్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్లే వాళ్లు జాగ్రత్తలు పాటించాలి



**మిర్యాలగూడ, జనవరి 10 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా ప్రజలు తమ స్వగ్రామాలకు, ఇతర పట్టణాలు, దూర ప్రాంతాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఇళ్లకు తాళం వేసి వెళ్లే సందర్భాల్లో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అన్నారు. శనివారం స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి ఆయన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పండుగలను దృష్టిలో పెట్టుకొని రద్దీ ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలు, ముఖ్య మైన ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలు, ఆర్థిక సంస్థలు, అపార్ట్మెంట్లు, కాలనీల వద్ద పోలీస్ సిబ్బంది సందర్శిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని వెల్లడించారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. బంగారం, వెండి ఆభరణాలు, నగదు, ముఖ్యమైన పత్రాలను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్ లో భద్రపరుచుకోవాలని,ఇల్లు ఖాళీగా ఉందని అనుమానం రాకుండా టైమర్ లైట్లు ఏర్పాటు చేయాలని, రాత్రివేళ కనీసం ఒక గదిలో లైట్ వెలిగేలా చూడాలని, సీసీటీవీ కెమెరాలు, అలారం సిస్టమ్స్ ఏర్పాటు చేయడం ద్వారా భద్రత మరింత మెరుగుపడుతుందన్నారు.శాంతి భద్రతల పరిరక్షణకు మిర్యాలగూడ పోలీసులు ప్రత్యేక బందోబస్తు చర్యలు, నైట్ పెట్రోలింగ్ గ్రామాలలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఏదైనా సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా దగ్గర్లో పోలీస్ స్టేషనకు సమాచారం ఇవ్వాలని కోరారు. హైవే పై ఉన్న ధాబాలు హోటల్లు మద్యం అమ్మకాలు జరుపుతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు సోమ నరసయ్య, నాగభూషణరావు, పీఎండి ప్రసాద్, ఎస్సైలు లక్ష్మయ్య రాంబాబు, శ్రీకాంత్ రెడ్డి వెంకటేశ్వర్లు కృష్ణయ్య,శేఖర్,ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# శివ సాయి రైస్ మిల్లు పై వస్తున్న ఆరోపణలు నిరాధారమైనవి

**సూర్యాపేట టౌన్, జనవరి 10, ప్రభాతవార్త;**

శివ సాయి రైస్ మిల్ పై వస్తున్న ఆరోపణలు ఎలాంటి ఆధారం లేకుండా స్పష్టత లేకుండా కావాలని మాపై ఆరోపిస్తున్నారని మిల్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లా కేంద్రంలోని మీడియా మిత్రులతో మాట్లాడుతూ సూర్యాపేట శాంతినగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని శివ సాయి రైస్ మిల్లును 15 సంవత్సరాలకు లీజుకు తీసుకొని మిల్లు నిర్వహిస్తున్నామని మేము రైతులకు ఎలాంటి అప్పు లేమని ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని మేము కొనుగోలు చేసి ప్రభుత్వానికి మా మిల్లు ద్వారా బకాయిలు చెల్లిస్తున్నామని కావాలనే మాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారన్నారు గతంలో మిర్యాలగూడలో, నేరేడుచర్లలో రైస్ మిల్లులలో అవకతవకలు కొనసాగించిన వ్యక్తి వారి దగ్గర మేము గుమస్తాలుగా ఉన్నామని గత కొన్ని సంవత్సరాల నుండి సొంతంగా మిల్లు నడుపుతున్నామని మా మిల్లు మంచిగా నడుస్తుందని ఓర్వ లేకనే మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మేము ధాన్యం పరంగా మిల్లు పరంగా ఎలాంటి అక్రమాలు చేసిన చట్టపరంగా ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోండని కానీ ఎలాంటి ఆధారం లేకుండా మాపై ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిని చట్టపరంగా శిక్షి ంచాలని మీడియా మిత్రులతో వారు అన్నారు.



# డివైఎఫ్ఐ ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**మాడుగులపల్లి, జనవరి 10ప్రభాతవార్త**

సంక్రాతి పర్వదినాన్ని పురస్కరించుకొని, మండలంలోని, ఆగమోత్కూర్ గ్రామ, ఉన్నత పాఠశాల ఆవరణం లో, డివైఎఫ్ఐ,డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ అఫ్ ఇండియా,ఐద్వా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో, సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ అండెం రేణుక యాదయ్య, డివైఎఫ్ఐ నాయకులు పథాని శ్రీను తెలిపారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలు, మన పూర్వికులు నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలను, సంస్కృతి, సంప్రదాయాలను, కుటుంబ బాంధవ్యాలను, తెలుపడం తో పాటు,మహిళలు అన్ని రంగాలలో, రాణించ గలరని, పోటీలలో గెలవాలనే ఉత్సాహం పెరుగుతుందని, పండుగ వేళ గ్రామస్థులందరి మధ్య స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడటానికి ముగ్గుల పోటీలు దోహదం చేస్తాయి.

# ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకున్న వారికే ప్రభుత్వ ఫలాలు ఇన్చార్జి ఏ డి ఏ సైదా నాయక్

**మిర్యాలగూడ, జనవరి 10 ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టా దారు పాసు పుస్తకం కలిగి ఉన్న రైతులు అందరు మీ సేవా కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్టర్ చేసుకోవాలని మిర్యాలగూడ ఇంచార్జి ఏ డి ఏ, ఏఓ సైదా నాయక్ కోరారు. శనివారం మండలంలోని వెంకటాద్రిపాలెం, తుంగపాడు, శ్రీనివాస్ నగర్ రైతు వేదికల వద్ద పీఎం కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రీ గురించి రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రభుత్వం నుండి రైతులకు అందించే అన్ని పథకాలు ఇకపై ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఆధారంగా అమలు చేయబడతాయని అన్నారు. పథకాల లబ్ది పొందెందుకు రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు నమోదు) చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ షఫీ,రైతులు తదితరులు పాల్గొన్నారు

# నేడు యాదవ సంఘం కాలమానుని ఆవిష్కరణ

**నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమం**

**మిర్యాలగూడ, జనవరి 10 ప్రభాతవార్త**

పట్టణంలోని యాదవ సంఘం భవనం నాగార్జున నగర్ మిర్యాలగూడలో యాదవ సంఘం కాలమానిని ఆవిష్కరణ, నూతనంగా సర్పంచులుగా ఎన్నిక కాబడిన వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అఖిల భారత యాదవ సంఘం కాలమానిని రూపకర్త జంగా లక్ష్మణ్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య యాదవ, యాదవ సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కట్టెబోయిన శ్రీనివాస్ పిన్నిబోయిన శ్రీనివాస్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని యాదవ బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# నేడు యాదవ సంఘం కాలమాని ఆవిష్కరణ

**మిర్యాలగూడ, జనవరి 10 ప్రభాతవార్త**

పట్టణంలోని యాదవ సంఘం భవనం నాగార్జున నగర్ మిర్యాలగూడలో యాదవ సంఘం కాలమాని ఆవిష్కరణ, నూతనంగా సర్పంచులుగా ఎన్నికైన వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అఖిల భారత యాదవ సంఘం కాలమానిని రూపకర్త జంగా లక్ష్మణ్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య యాదవ, యాదవ సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కట్టెబోయిన శ్రీనివాస్ పిన్నిబోయిన శ్రీనివాస్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని యాదవ బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# కాల్వ కట్టలు,రోడ్ల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 10, ప్రభాతవార్త:**

హుజూర్ నగర్ పట్టణంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేదలకు ఇవ్వతలపెట్టిన 2160 సింగల్ బెడ్ రూమ్ ఇండ్ల లో ప్రథమ ప్రాధాన్య త కాల్వ కట్టల, రోడ్డు నిర్వాసితులకు ఇచ్చి ఆదుకో వాలని సీఐటీయూ అనుబంధ శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూని యన్ జిల్లా ప్రధాన కార్య దర్శి ఎలక సోమయ్య గౌడ్ కోరారు హుజూర్ నగర్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 2026 వ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవి ష్కరణ సంఘం కార్యాలయం లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ ఇందిరమ్మ ఇండ్ల కేటాయిం పు రాజకీయాలక తీతంగా పార దర్శకంగా నిర్వహించాలన్నారు. నూతన సంవత్స రంలో కార్మికు లు తమ శ్రమకు తగిన వేతనం పొందుతూ సంతోషంగా జీవించా లని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మం లో భవన నిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరే కంటి అంజయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి కొమరరాజు నాయ కులు కంచుపాటి రాంబాబు, షేక్




నాగులు మీరా తురక నరేష్, అమరబోయిన నాగేంద్ర బాబు, భారతం రాజేష్, యానాల శ్రీను, ఎండి బాబా, శీలం సైదులు, కొత్తపల్లి శ్రీను, కాసారపు నరేష్, పెదకాసు సారయ్య, దుండిగల్ నారాయణ, పురుషోత్తం, జలా ల్, శ్రావణ్, రాజు, సాయి, శివా జీ, షబ్బీర్, కె ఉదయ్, నాగుల్, ఉపేందర్, తదితరులు పాల్గొ న్నారు.

# బిఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 10, ప్రభాత వార్త:**



వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో హుజూర్ నగర్ పట్టణంలోని 28 వార్డులలో పార్టీ పోటీ చేసే విషయంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశం శనివారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ము న్సి పల్ ఎన్ని కల్లో అన్నీ వార్డుల లో పార్టీ అభ్యర్థులను నిలిపి మెజార్టీ స్థానాలు గెలుచుకోవటం తో పా టు హుజూర్ నగర్ మున్సిపాలిటీ పీఠంపై గులాబీ జెండా ఎగిరేలా నాయ కులంతా ఐక్యంగా కృషి చేయాలని నిర్ణ యించారు. ఈసారి రాష్ట్రంలో వచ్చేది బీఆర్ ఎస్ ప్రభుత్వమే నని ధీమా వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయడం లో పూర్తిగా విఫలమైందని విమ ర్శించారు ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరా వు, పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, సీనియ ర్ నాయకులు కేఎల్ఎన్ రెడ్డి, నియోజకవర్గ బిఆర్ఎస్వి అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, గిన్నిరెడ్డి వెంకట్ రెడ్డి, కోలపాటి వెంకటేశ్వర్లు, పారేపల్లి నరసింహా రావు తూముల శ్రీనివాస్, మెం డెం పెద్ద లక్ష్మీనర్సు, రామలక్ష్మ మ్మ, రాగి రాజశేఖర్, పలు వార్డు అధ్యక్షులు, పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు

# మిత్రుని కుటుంబానికి 15వేలు, 50 కేజీల బియ్యం అందజేత

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 10,ప్రభాత వార్త :**



అనారోగ్యంతో మృతి చెందిన తోటి స్నేహితుడు బైరం వెంక య్యా కుటుంబానికి అండగా నిలిచి కుటుంబ సభ్యులకు రూ 15వేలు, 50 కేజీల బియ్యం ఓపెన్ ఐస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 2001 2004 లో నాటి చైతన్య భారతి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు శనివారం అందించి ఆదర్శంగా నిలిచారు. ఈ సంద ర్భంగా సొసైటీ కార్యదర్శి సులువ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్ గా పనిచేసి అకస్మాత్తుగా ఆరోగ్యం దెబ్బతిని మృతి చెందిన వెంకయ్య కుటుంబ సభ్యులకు తమ ఓపెన్ ఐస్ సొసైటీ తరఫున ప్రతినెల రూ 1500 లు పెన్షన్ గా 2 సంవత్స రాల వరకు అందిస్తామని తెలిపారు. ఆర్థిక సహాయం చేసిన మిత్రులు మోతిలాల్, స్వప్న, శ్రీను, పావని,నవీంద్ర, శంకర్, హరిత కాగా ఈ కార్య క్రమంలో సొసైటీ సభ్యులు సులు వ శ్రీను, బానోతు మోతిలాల్ సులువ చంద్రశేఖర్, కోలపూడి దయాకర్ డి ఎస్ ఆర్ ట్రస్ట్ దగ్గుపాటి బాబురావు, కుడి తొట్టి ఇర్మియ,మామిడి ఇమ్మాని యేల్, కోల్లపూడి ఏసురత్నం, కోలపూడి కళ్యాణ్, మాద ఏసు సోమగాని సుజాత, కృష్ణ, ఐల శీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

**పాలక వీడు,జనవరి,10,ప్రభాతవార్త**



పాలకవీడు మండలంలోని గుడుగుంట్ల పాలెంలోని రైతు వేదికలో నిర్వహించిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమనికి జి, శ్రీధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి. ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవడం వల్ల కేంద్ర మరియు రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చు. పీఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడి తప్పనిసరి. బీమా, సబ్సిడీలు, రుణాలు మరియు ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయి. ఒకే ఐడితో లబ్ధి నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తుంది స్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయి.ఫార్మర్ రిజిస్ట్రీకి అవసరమైన పత్రాలు ఆధార్ కార్డు, భూమి పట్టాదారు పాస్ పుస్తకం మరియు ఆధార్ లింక్ అయ్యి ఉన్నటువంటి మొబైల్ నెంబరు తప్పనిసరిగా అవసరం. ఫార్మర్ రిజిస్ట్రీ మీ దగ్గరలోని మీసేవ కేంద్రము లేదా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిచే నమోదు చేసుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో బి. కళ్యాణ్ చక్రవర్తి, మండల వ్యవసాయ అధికారి ,వై. శ్రీకాంత్ ,వ్యవసాయ విస్తరణ అధికారి మరియు రైతులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల క్యాలెండర్ ఆవిష్కరణ

**పాలకవీడు,జనవరి,10, ప్రభాతవార్త**

భవన నిర్మాణ కార్మికుల నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కర ణసూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం మిగడం పహాడ్ తండాలో సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ధనావత్ నెహ్రూ మాట్లాడుతూ, నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు నిధులను వెంటనే విడుదల చేసి, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను పరిష్కరించే విధంగా స్పష్టమైన మార్గదర్శకాలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రూపావత్ ఏడుకొండలు, ఎస్.కె. మోలాలి, రుతమ్మ, కోటేశ్వరరావు, గోపాల్, కపూర్యా, గ్రామ సర్పంచ్ భూక్య చందు, ఉపసర్పంచ్ భూక్య సక్రు, భవన నిర్మాణ కార్మికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.






# ఈనెల 12న శ్రీ కోదండ రామాలయంలో ముగ్గుల పోటీలు

**నేరేడుచర్ల జనవరి 10 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ఈ నెల 12న సోమవారం ధనుర్మాసము, సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి శనివారం తెలిపారు, ఆలయ ఆవరణ లో ఉదయం 10 గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభమవుతాయని ఆసక్తికర మహిళలు సకాలంలో పాల్గొనాలని కోరారు, పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకి ఆసక్తికరమైన బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ చేయూతతో దేవాలయానికి విద్యుత్తు లైను ఏర్పాటు

**నేరేడుచర్ల జనవరి 10 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం బక్కయ్య గూడెం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆర్థిక సహాయంతో తిరుపతమ్మ గుడి వద్దకు విద్యుత్తులైన ఏర్పాటు చేశారు, గ్రామ శివారులో ఉన్న గుడి కి విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ ఆర్థిక సహాయంతో 50వేల రూపాయల విలువగల ఆరు స్తంభాలు, తీగలు వేసి, విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారు, పార్టీ నాయకులు కార్యకర్తలు సొంత నిధులతో దేవాలయానికి విద్యుత్తులైన ఏర్పాటు చేయడం పట్ల పలువురు అభినందించారు

# శ్రీవేంకటేశ్వరునికి వైభవంగా పండరసాలతో అభిషేకములు

**మేళ్ళచెరువు జనవరి 10 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస ఉత్సవ 26వ రోజు కార్యక్రమాలలో భాగంగా అనేక రకాల పండ్లరసాలతో అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 26వ పాశురగానం, పఠనం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నరగిరినాథుని రాఘవాచార్యులు, నరసింహా చార్యులు, రంగభట్టరా చార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువర్చనశర్మ, శివధను జయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భటర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గుప్త నిధులతో తవ్వకాలు : ఆరుగురి అరెస్ట్

**తుర్కపల్లి ,జనవరి 10 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామ శివారులో గుప్త నిధుల కోసం అక్రమంగా తవ్వకాలు జరుపుతున్న ఆరుగురు వ్యక్తులను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై మహమ్మద్ తక్యుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం మాదాపూర్ గ్రామ శివారు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు గుప్త నిధుల కోసం త్రవ్వకాలు జరుపుతున్నారని సమాచారం అందడంతో తమ సిబ్బందితో కలిసి ఆకస్మికంగా సంఘటన స్థలానికి చేరుకొని ఆరుగురు నిందితులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి ఒక హిటాచి( జెసిపి), ఒక కారు, క్షుద్ర పూజల కోసం ఉపయోగించిన పూజా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నిందితులను పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు. అరెస్టు చేసిన వారిలో పులి కుమారస్వామి(ఈసీఐఎల్), రామినేని కృష్ణ కిషోర్(విజయవాడ), పాగోలు శ్రీనివాస్(విజయవాడ), ఆకుల నరసింహారావు(విజయవాడ) తాత కృష్ణ కాంత్ ( ఖమ్మం), పల్లపు వేణు(బొమ్మలరామారం) ఉన్నారని తెలిపారు. ప్రజలు ఎవ్వరు మూఢనమ్మకాలు క్షుద్ర పూజలను నమ్మి మోసపోవద్దని అన్నారు. అక్రమంగా గుప్తనిధుల తవ్వకాలు జరపడం చట్టరీత్య నేరమని ,ఎక్కడైనా ఇలాంటి అనుమానాస్పద త్రవ్వకాలు లేదా క్షుద్ర పూజల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని



అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని అన్నారు

## యాదగిరి గుట్ట వార్త

# దారి చూపాలి... బంటుగూడెం గ్రామస్తుల వేడుకోలు

**రాజాపేట, జనవరి 10 ప్రభాతవా**



రాజపేట మధిర కాలనీ బంటు గూడెం గ్రామానికి వెళ్లే దారి మూసివేసే ప్రయత్నం జరుగుతున్నదని వెంటనే అధికారులు తమకు దారి చూపాలని గ్రామస్తులు శనివారం కోరారు. 60 కుటుంబాలు వందమంది ఓటర్లు గల కాలనీలో 100 సంవత్సరాల నుండి ముత్తాతలు, తాతలు, మేము ఇదే దారి వెంట నడుస్తున్నామని ఇదే గ్రామానికి చెందిన సందిల బాలరాజు అనే వ్యక్తి దారి మూసే ప్రయత్నం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దౌర్జన్యంగా మామీద కేసులు నమోదు చేసే ప్రయత్నం చేస్తూ దాడులు చేస్తున్నారని ,అతనితో మాకు ప్రాణం భయం ఉన్నదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఘనంగా జీర్ణోదరణ మండల పూజా మహోత్సవం

**రాజాపేట, జనవరి 10 ప్రభాతవార్త**





రాజాపేట మండల కేంద్రంలోని అతి పురాతన మహిమాన్విత శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం ( మఠం ) లో జీర్ణోద్ధరణ మండల పూజ మహోత్సవం ఘనంగా జరిగింది. శనివారం ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ , స్వస్తి వాచనం ,దేవతాహ్వానం కలశ స్థాపన ,శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకములు ,సహస్ర తులసీదళార్చన , జై శ్రీమన్నారాయణ భక్త బృందం చే విష్ణు సహస్రనామ పారాయణములు ,లలితా సహస్రనామ పారాయణములు , గోవింద నామ పారాయణములు నిర్వహించారు. స్వామివారి పల్లకి సేవ మహా నైవేద్య నివేదన మంగళ నీరాజనం మంత్రపుష్పములు నిర్వహించినారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు మహంత్ సత్యనారాయణ దాస్ వైష్ణవ్ జై శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం వారి విశేష సేవలను ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామేశ్వర్ దాస్ వైష్ణవ్ గౌరవ్ దాస్ వైష్ణవ్ , బుడమ సత్యనారాయణ ,గాండ్ల నర్సింగారావు రఘుపాల్ సింగ్ ఠాగూర్ ,నంగునూరు రాజేశ్వర్ , బిర్రు శ్రీనివాస్, గుర్రం నరసింహులు, బిక్షపతి, వెంకటేష్, శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం పాల్గొన్నారు. చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు జరిగాయి.

# నిరోషా స్వామి సన్మాన మహోత్సవానికి ఆహ్వానం..

**ఆలేరు, జనవరి 10,ప్రభాతవార్త:**

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన ఉప్పల్ బగయత్ శిల్పారంలో నిర్వహించనున్న మాదిగ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన మహోత్సవం కార్యక్రమానికి శారాజుపేట గ్రామం నుండి రెండో వార్డు మెంబర్గా గెలుపొందిన చిలుకు నిరోషా స్వామి ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ శాఖ మంత్రివర్యులు ఆద్లూరు లక్ష్మణ్ హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూషి మహేష్ మాదిగతో పాటు పలువురు నాయకులు శారాజుపేటలో నిరోషా స్వామి ఆహ్వానం అందజేశారు. అనంతరం చిలుకు నిరోషా స్వామి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గెలుపొందిన మాదిగ ప్రజాప్రతినిధులకు ఇలాంటి సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ తరహా కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో ప్రజాప్రతినిధులపై బాధ్యత మరింత పెరుగుతుందని, గ్రామ పాలనతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థంగా నిర్వహించేందుకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ఆయన హర్షాతిరేకాలతో కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు బూసి పాక మహేష్ మాదిగ, కూరెళ్ల రమేష్ మాదిగ, బైర్పాక నాగరాజు మాదిగ, బొట్ల శ్రీనివాస్ మాదిగ, గుర్రం మహేందర్ మాదిగ, సంఘీ స్వామి మాదిగ, బైర్పాక సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి నగదు, బియ్యం అందజేసిన ముత్యం రాజు

**రాజాపేట జనవరి 10 ప్రభాతవా**

ర్తాజాపేట మండలం బొందుగుల గ్రామంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యం రాజు ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన (ఎరుకల)బెల్లంకొండ యాదగిరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ శనివారం దశదిన సందర్భంగా 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమానికి, ఉప సర్పంచ్ అబిద్, బిజెపి 5వార్డు మెంబర్ బోదాసు యాదమ్మ, బోదాసు రాములు, పొన్నమైన రాజు, బండ ఆంజనేయులు,పొన్నమైన నాగరాజు, బొమ్మ శేఖర్, బొమ్మ నరసింహులు,బొచ్చు రాజు, నర్మేట వినయ్,దోరగోల్ల మహేష్, అనుప పరశురాములు,బోదాస్ కుమార్,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందించిన ప్రవీణ్

**రాజాపేట జనవరి 10 ప్రభాతవార్త**

రాజపేట మండల కేంద్రంలోని కోయ మంగమ్మ ఇటీవల మరణించగా శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించిన తాళ్లపల్లి ఫౌండేషన్ చైర్మన్ తాళ్లపల్లి ప్రవీణ్ కుమార్ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు నాయకులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు తాళ్లపల్లి ప్రవీణ్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# సర్పంచులకు సన్మానం



**తుర్కపల్లి, జనవరి 10 ప్రభాత వార్త**

తుర్కపల్లి మండలం గ్రామపంచాయతీ యూనియన్ ఆధ్వర్యంలో మండలంలో గెలుపొందిన సర్పంచులను సన్మానించారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రం సర్పంచ్ సోమల వెంకటేశం, దత్తాయిపల్లి సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ,గంధ మల్ల సర్పంచ్ బొత్త రాములు, ములకలపల్లి సర్పంచ్ బానోతు బులి వీరన్న, మల్కాపూర్ సర్పంచ్ సోన్నాయిల రఘు, వాసాలమర్రి సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు, తిరుమల పురం గ్రామ సర్పంచ్ దొనికెన రేణుక వెంకటేష్ యాదవ్, చిన్న లక్ష్మాపురం సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి,ధర్మారం సర్పంచ్ ధనావత్ రజిని, గొల్లగూడెం సర్పంచ్ ధనావత్ రమేష్ లను సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు కసిర బోయిన శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సర్పంచులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షులు బూసి శేఖర్, ప్రధాన కార్యదర్శి పలుగుల ప్రశాంతి, కోశాధికారి తుటి కృష్ణ, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

# శివాలయంలో సామూహిక ఓంకార నినాదం

**రాజాపేట జనవరి 10 ప్రభాతవార్త**

గుజరాత్ లోనీ సోమేశ్వర దేవాలయం పై గజని మహమ్మద్ 17 సార్లు దాడి చేసి దోచుకెళ్లి శనివారం 1000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజాపేట లో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు ఇచ్చిన పిలుపుమేరకు రాజపేట పట్టణంలోని శ్రీ శివాలయం దేవాలయంలో సామూహిక ఓంకార నినాదం చేసారు. భజన ,స్వామివారికి హారతి కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు సాధనబోయిన శంకర్, కాసోజు సంపత్, గొట్టిపాముల సాయికృష్ణ, చిగుళ్ల బీరప్ప, ఎక్కలదేవి శ్రీహరి, దొంతి పరమేష్, ఆలయ అర్చకులు వైరాగ్యం చంద్రశేఖర్ పంతులు పాల్గొన్నారు

## రఘునాథపురంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కర



**రాజపేట జనవరి 10 ప్రభాతవా**

ప్తద్మశాలి నూతన క్యాలెండర్ రఘునాథమార్కండేయ పద్మశాలి సంఘం ఆవరనలో శనివారం ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షులు బింగి బాలరాజు మాట్లాడుతు పద్మశాలి ఐక్యతతో సమాజానికి ఆదర్శంగా ఉండాలని ఉన్నత పదవులు చేపట్టాలని, సంఘ అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. ఇటివల ఎన్నికైన పద్మశాలి గ్రామపంచాయి వార్డు నంబర్లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కులభాందవులు పాల్గోనారు.

# హరిదాసు సంకీర్తనలతో మేల్కొలుపు ఆనందదాయకం

**రాజాపేట జనవరి 10 ప్రభాతవా**

ధనుర్మాసంలో హరిదాసు సంకీర్తనతో మేల్కొనడం ఎంతో సంతోషంగా ఉందని గ్రామ ప్రజల సంక్షేమం కోరుతూ మహిళ హరిదాసు రేపాక భాగ్యలక్ష్మి నగర సంకీర్తన వెలకట్టలేనిదని మాజీ ఎంపీటీసీ ఎర్రగోకుల లావణ్య జస్వంత్ దంపతులు అన్నారు. శనివారం వేకువ జామున మహిళా హరిదాసు రేపాక భాగ్యలక్ష్మి నియమనిష్టలతో పాటలు పాడుతూ తోచిన బహుమతి అందజేసిన సందర్భంగా ఎర్ర గోకుల లావణ్య జస్వంత్ లతోపాటు పలువురు మాట్లాడారు. ఉపవాస దీక్షతో తండ్రి రేపాక మురళి వారసత్వాన్ని పుచ్చుకొని ప్రజల క్షేమం గ్రామ అభివృద్ధి కోసం రేపాక భాగ్యలక్ష్మి హరిదాసుగా చేస్తున్న సంకీర్తన దీక్షలు జిల్లాలో ఏ గ్రామంలో లేవన్నారు. సరైన ఆదరణ లేకున్నప్పటికీ తండ్రి వంశపారంపర్యవృత్తిని భాగ్యలక్ష్మి కొనసాగించడం అభినందనీయమన్నారు

## జాతీయ సైన్స్ ప్రదర్శనకు కొల్లు మహిదర్,ఎంపిక



**సూర్యాపేట, జనవరి10, ప్రభాతవార్త :**
కామారెడ్డి జిల్లా కేం ద్రంలో నిర్వహించిన రాష్ట్ర సైన్స్ ఫెస్ట్ 2025లో చివ్వెంల మండల పరిధిలోని ఎం ఎస్ఆర్ సెంట్రల్ స్కూల్ విద్యార్థి తన టాలెంట్ చూపించాడు. ఆ విద్యార్థి కొల్లు మహిదర్ రూపొందించిన ఖీస్మార్ట్ స్టీరింగ్ విత్ హెల్త్ అలర్ట్స్ టు రెడ్యూస్ ది అక్సిడెంట్ఖీ ఉత్తమ ఎగ్జిబిట్గా నిలిచి జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు డీఈఓ అశోక్,తెలిపారు.ఆయనతోపాటు గా ఉపాధ్యాయులు, అభినందన తెలిపారు. ఈ సందర్భంగాడిఇఓ,మాట్లాడుతూ, విద్యార్థులు కొత్త విషయాలు కనిపెట్టి వారి టాలెంట్ ని నిరూపించుకోవాలని అన్నారు.అనంతరం,విద్యార్థి మాట్లాడుతూ జాతీయస్థాయి,ప్రదర్శనకు ఎంపిక కావడం, చాలా సంతోషంగా ఉందని, ఈ ప్రాజెక్టు విజయవంతం కావడానికి, మా పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు, నాకు చాలా రకాలుగ ానసహకారం,అందించారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పని హక్కుపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడిని ఖండించాలి



**సూర్యాపేట, జనవరి10, ప్రభాతవార్త:**
ప్రధాని మోదీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి జి రాం జి 2025 పేరుతో 197 బిల్లును తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని, పని హక్కుపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడిని ప్రతి వ్యక్తి ఖండించాలని డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య అన్నారు.శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్వతంత్ర పోరాటంలో అహింసా మార్గంలో పోరాటం చేసి సత్యాగ్రహమే ఆయుధంగా బ్రిటిష్ పాలనపై పోరాటం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుండి తొలగించి విజి రాంజీ అనే కొత్త పేరు పెట్టడమే కాకుండా పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం దెబ్బతీసే విధంగా చేస్తూ బిజెపి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని ఆయన అన్నారు.యూపీఏ ప్రభుత్వంలో సోనియాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు వలసలు పోకుండా, వారు నివసించే గ్రామంలోనే పని కల్పించే విధంగా పార్లమెంట్లో చట్టం చేసి ప్రతి రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేసే విధంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొని వచ్చిందని ఆయన అన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం కేంద్రం 60శాతం రాష్ట్రం 40శాతం నిధులు భరించాలనే మార్పులు చేయడం వల్ల ఈ పథకాన్ని రాష్ట్రాలకు భారంగా మారి రద్దు చేసే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అంజలి, మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ఎస్సీ సెల్ రాష్ట్రనాయకులు చింతమల్ల రమేష్, నాగుల వాసు, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, రావుల రాంబాబు,అక్కినపల్లి జానయ్య, పిడమర్తి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున ఉన్నత పాఠశాలలోఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**నూతనకల్.. జనవరి 10 ప్రభాతవార్త..**
మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే వేషధారణలతో పాటు ఆధ్యాత్మికతను తెలియజేసే విధంగా సృష్టికర్తలైన బ్రహ్మ,విష్ణు,మహేశ్వరుల వేషధారణలు వేసి ప్రదర్శించడంతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలైన యక్షగానము,బుర్రకథ,గొల్ల సుద్దులు,గోదాదేవి కళ్యాణం వంటి నాటక ప్రదర్శనలను ప్రదర్శించి చూపరులను అలరించారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల గౌరవభావాలను పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న గౌడ్,మొగుళ్ళ వెంకటనారాయణ,మహమ్మద్ మతిన్,నల్లగొండ వెంకట్, మొగుళ్ళ మధు,సౌమ్య, ప్రియాంక,రాజేశ్వరి,నవ్య, హేమలత,సునీత,యాస్మిన్, ప్రియాంక,పావని,స్వప్న,శృతి, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు ఘన సన్మానం



**జాజిరెడ్డిగూడెం, జనవరి 10 (ప్రభాత వార్త):**
జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, డి. కొత్తపల్లి గ్రామాల సర్పంచులు చిల్లంచర్ల విద్యాసాగర్, బింగి కృష్ణ, దోమలపల్లి సంధ్య గోవర్ధన్‌లను శనివారం అర్వపల్లి వర్తక వాణిజ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మి ్మ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భైరబోయిన మహారాజు, పోలోజు మదనాచారి, వ్యాపార సంఘం ఉపాధ్యక్షులు కొప్పోజు సతీష్, కోశాధికారి భైరిక శ్రీనివాస్, మామిడాల రాజలింగం, జిన్నా శ్రీనివాస్, కుంకుడుపాల రవీందర్, గుగ్గిళ్ల వేణు, ఏ. వేణు, కుంభం వెంకన్న, ఏ. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ విద్యాసాగర్



**జాజిరెడ్డిగూడెం, జనవరి 10 (ప్రభాత వార్త):**
అర్వపల్లి గ్రామానికి చెందిన సాయిని ఎల్లయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ పరామర్శించి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్‌తో కలిసి మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మూసీ ప్రాజెక్ట్ చైర్మన్ అలువాల వెంకటస్వామి, ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల రాంబాబు, మాజీ ఎంపీటీసీ కునుకు శ్రీను, మాజీ సర్పంచి భైరబోయిన రామలింగయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భైరబోయిన మహారాజు, పోలోజు మదనాచారి, కుంభం వెంకన్న, వార్డు సభ్యులు మామిడి మల్లేష్, సాయిని వీరస్వామి, నోముల కార్తీక్, మేడి సంపత్, లింగంపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని మనోహర్, భైరబోయిన నాగేష్, సాయిని రాము, సాయిని యాగానందం తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## చిత్రపటాలకు పాలభిషేకం

**.తిరుమలగిరి జనవరి 10 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని రాఘవపురం గ్రామంలో డిసిసి జిల్లా మాజీ అధ్యక్షులు రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి ముఖ్యమంత్రి ఎమ్మెల్యే వెంకన్న యాదవ్ చిత్ర పటానికి గ్రామ సర్పంచ్ దారావత్ చిరంజీవి,గ్రామ ప్రజలు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిరంజీవి మాట్లాడుతూ చెవిటి వెంకన్న యాదవ్ కృషి తో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మామిడాల నుండి కుంట్లపలి వరకు దాదాపు 18.4 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు నిర్మాణం కు నిధులు మంజూరు చేయించారాని అన్నారు. త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు గ్రామల ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చిన చెవిటి వెంకన్న యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ మంజుల, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు బీమా కోటేష్ కత్తి శీను రామ్మూర్తి ధరావత్ నాగన్న మెగ్య శీను శ్రీమన్ సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఫాతిమా స్కూల్లో ముందస్తుగా ఘనంగా సంక్రాంతి వేడుకలు

**తిరుమలగిరి జనవరి 10 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండల కేంద్రంలోని ఫాతిమా పాఠశాలల్లో ముందస్తుగా ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు పాఠశాలల్లో పిల్లల మరియు ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో సంక్రాంతి ముగ్గులు బొమ్మెమ్మలు పెట్టి సంక్రాంతి భోగిమంటలతో అలరించారు హరిదాసు కీర్తనలు గంగిడ్లతో ప్రత్యేక ఆకర్షనీయంగా నృత్యాలు చేశాయి ఈ సందర్భంగా ఆ పాఠశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ హంటోనీ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు ఎంతో ఘనంగా నిర్వహించుకునే ఈ సంక్రాంతి పండుగలను ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆనందంతో సంక్రాంతి వేడుకలను నిర్వహించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆధార్ పథకానికి రైతులు నమోదు చేసుకోవాలి

**నూతనకల్..జనవరి 10 ప్రభాతవార్త..**
. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ ఆధార్ పథకం వివిధ పథకాల లబ్ధి పొందేందుకు వ్యవసాయ భూమి పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులు తమ భూముల వివరాలను అంతర్జాలంలో నమోదును చేసుకోవాలని మండల ఎక్స్ టెన్షన్ అధికారి భుషిగంపల జానయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూమి పట్టాదారు పాసుపుస్తకం కలిగినరైతులు సమీపంలోని మీసేవ కేంద్రాలలో



ఈనెల 16 లోగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటిపి కోసం ఆధార్ కార్డు కు లింకు ఉన్న సెల్ ఫోన్ తీసుకెళ్లాలని సూచించారు.

## ఘనంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్



**ఆత్మకూరు ( ఎం) జనవరి 10 ప్రభాతవార్త :**
వందల సంవత్సరాల మతోన్మాద దాడులను ధిక్కరిస్తూ, వెయ్యి సంవత్సరాలుగా శిఖరంలా నిలిచిన సోమనాథ్ ఆలయ ఘన చరిత్రను స్మరించుకుంటూ, ఆలయ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన హైందవ వీరులను గుర్తు చేసుకునేలా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ 2026 కార్యక్రమాన్ని శుక్రవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని శివాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోమనాథ్ ఆలయం భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తోందని, ఎన్నో దాడులను తట్టుకొని నేటికీ అజేయంగా నిలిచిన ఈ ఆలయం హైందవ స్వాభిమానానికి చిహ్నమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు గజరాజ్, కాశీనాథ్, రాగటి మత్స్యగిరి గౌడ్, రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొబ్బల ఇంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, పుల్లయ్యగూడెం సర్పంచ్ నర్రాముల రామలింగయ్య, ఆత్మకూర్ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్, మండల నాయకులు బండి ఉప్పలయ్య గౌడ్, మోటకొండూర్ బీజేపీ నాయకులు పాండురంగారెడ్డి, ఆత్మకూర్ బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య గౌడ్, మండల నాయకులు పరకాల రాంబాబు గౌడ్, కోరే లక్ష్మణ్, ఎండి అబ్బాస్, యాస వెంకట్రెడ్డి, యాస శ్రీనివాస్ రెడ్డి, బబ్బురి శివలింగం గౌడ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ బండారి సాయితో పాటు శివాలయ పూజారి గంగాధర్ పంతులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

**ఆత్మకూరు (ఎం) జనవరి 10 ప్రభాతవార్త:**
గ్రామీణ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. ఆత్మకూరు మండలం పుల్లాయిగూడెం గ్రామంలో తడిసిన విమలమ్మ ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ రామలింగయ్యతో కలిసి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ, క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షి ంచారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని, స్వయంగా కొద్దిసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను, క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో



మండల అధ్యక్షుడు కాశీనాథ్, ప్రధాన కార్యదర్శి మత్స్యగిరి, జిల్లా నాయకులు బొట్టు అబ్బయ్య, ఇంద్రారెడ్డి, సత్యనారాయణ, పాండురంగారెడ్డి, భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కోకన్వీనర్ ఉదయ్ కుమార్, ఉప సర్పంచ్ తండ రమేష్, మండల నాయకులు బండి ఉప్పలయ్య, కోల సోమేష్, పొడుగు వెంకటేష్, మణికాంత్, టోర్నమెంట్ నిర్వాహకులు సుభాష్ రెడ్డి, మహేష్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 10:**
తెలంగాణ రాష్ట్ర ఆదివాసి చైర్మన్గా ఎన్నికై శనివారం హాలియా ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చిన ఆదివాసి చైర్మన్ , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి అధ్యక్షతన శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం సాగర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంపటి శీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్, ఆంగోత్ భగవాన్ నాయక్, శ్రీను, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మెండే ముత్యాలు

**పెద్దపూర జనవరి 10 ప్రభాతవార్త**



మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ శిరసనగండ్ల ప్రదీప్ శిరీష ల చిన్న కుమార్తె యోషిత లక్షి ్మ అనసూయా పుట్టినరోజు వేడుకలు హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మెండే ముత్యాలు ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున తరలి వెళ్లి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నక్కల నాగమ్మ మట్టారెడ్డి, గుంటుక సైదిరెడ్డి, ఇరుమాది నర్సిరెడ్డి, శ్రీనివాస రెడ్డి ఇరుమాది పాపిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శంకర్, మురళి, జూపల్లి వెంకన్న, జూపల్లి మల్లయ్య, కోటేష్, వెంకన్న, మెండ వెంకన్న, పల్లెబోయిన వెంకటయ్య, గంగయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెరాటిగూడెంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**గుర్రంపోడు, జనవరి 10, ప్రభాతవార్త:**
గుర్రంపోడు మండలం తెరాటిగూడెం గ్రామంలో శనివారం రోజున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ జక్కల స్వప్న భాస్కర్ చేతుల మీదుగా నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి వైభవంగా శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సౌకర్యార్థం, పరిపాలన సౌలభ్యం కోసం అధునాతన భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండయ్య, వార్డు మెంబర్ జాల నాగేష్, జక్కల నరసింహ, చేగొండి నరసింహ, మాజీ ఉపసర్పంచ్ గుండేటి వెంకటరెడ్డి, శివర్ల భాస్కర్ మరియు పంచాయతీ కార్యదర్శి సంధ్య తదితరులు పాల్గొన్నారు.






## అర్వపల్లిలో ఐకేపీ గ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**జాజిరెడ్డిగూడెం జనవరి 10(ప్రభాత వార్త)**
అర్వపల్లి గ్రామంలోని ఐకేపీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మామిడి శ్రీను, వార్డు సభ్యులు నోముల కార్తీక్, మామిడి మల్లేష్, మేడి సంపత్, లింగంపల్లి యశోద (లింగంపల్లి సైదులు), గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భైరబోయిన మహారాజ్, అలువాల వెంకటస్వామి, జిన్నె శ్రీను, మధుసూదనాచారి పాల్గొన్నారు. అలాగే టోర్నమెంట్ నిర్వాహకులు ఈద కోటి ప్రసాద్, అనగందుల నాగరాజు, భైరబోయిన వేణుగోపాల్, మహ్మద్ మసూద్‌తో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు కోమారి సురేష్, మామిడి సురేష్, అలువాల రాజు, గుడిసె అంజి, కనుకు సాయి, కోమారి విష్ణు, పులిచర్ల ప్రభు, కోమారి సిద్ధార్థ, బండి మహేష్, చింటు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ సూర్యనారాయణ స్వామిని దర్శించిన మాజీ ఎస్పీ రాజేంద్రప్రసాద్

**జాజిరెడ్డిగూడెం, జనవరి 10 (ప్రభాతవార్త):**



ఓం నమో భగవతే సూర్యాయ నమః అఖండ జ్యోతి స్వరూపుడైన శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రాన్ని గతంలో సూర్యాపేట జిల్లా ఎస్పీగా సేవలందించి ఇటీవల పదవీ విరమణ చేసిన రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుల నుండి స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి కృపతో సమాజానికి శాంతి, శుభాలు కలగాలని వారు ఆకాంక్షి ంచారు.

## శాంతి భద్రతలు కాపాడటంలో ప్రజలు పోలీసులకు సహకరించాలి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 10**




శాంతి భద్రతలను కాపాడటంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, అసాంఘిక చర్యలకు పాల్పడకుండా చట్టాలకు లోబడి ప్రతి ఒక్కరు ఉండాలని నార్కెట్పల్లి నూతన ఎస్సై పందిరి విష్ణు కోరారు. శనివారం ఆయన నార్కెట్పల్లి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

## ఈనెల 12న ఓటర్ తుది జాబితా ప్రకటన

నేరేడుచర్ల జనవరి10 ప్రభాతవార్త



ఈనెల 12వ తేదీన ఓటర్ తుది జాబితా ప్రకటిస్తామని నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి తెలిపారు. శనివారం ఓటరు అభ్యంతరాల మీద జరిగిన రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాటాడుతూ ఇప్పటికే పూర్తిస్థాయిలో ఫోటోతో పాటు ఎన్నికల జాబితా తయారయ్యిందని అభ్యంతరాలు ఉంటేసూచించాలని కోరారు. 13వ వార్డు పోలింగ్ బూతును ప్రగతి స్కూల్ నుంచి మార్చి శ్రీవాణి స్కూల్లో ఏర్పాటు చేసి, అందులో 5వ వార్డు బూతు ప్రగతి స్కూల్లో ఏర్పాటు చేస్తామని, తెలపగా బీఆర్ఎస్ నాయకుడు దొండపాటి అప్పిరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశాడు. 13వ వార్డును ప్రగతి స్కూల్లో ఉంచి 5వ వార్డును మార్చాలని కోరారు. 5 వ వార్డును మార్కెట్ కార్యాలయంలోకి మారుస్తామని కమీషనర్ తెలిపారు. ఇంకా అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరగా డబుల్ ఓట్లు తొలగించాలని కోరారు. అలా ఉన్న వాటిని ఫిర్యాదు చేస్తే తొలగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో పలువు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## చెరువులో చేప పిల్లలను వదిలిన పంచాయతీ పాలకవర్గం

కట్టంగూర్, జనవరి 10, ప్రభాతవార్త



ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా అందిస్తున్న చేప పిల్లలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మండలంలోని కల్మెర సర్పంచ్ తోటకూరి జలజ యాదయ్య అన్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన చేసి పిల్లలను కలిమెర గ్రామ పంచాయతీ పాలకవర్గంతో కలిసి గ్రామంలో బంజరుకుంట, తెట్టెకుంట చెరువులలో వదిలారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. అవకాశాన్ని మత్యకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కమ్మంపాటి లింగమ్మయాదయ్య, వార్డు సభ్యులు, మాజీ ఉప సర్పంచ్ లు నాగోజు వెంకటాచారి, తండు గిరి బాబు గౌడ్, వార్డు సభ్యులు పూదూటి కళమ్మ, కమ్మం పాటి శ్రీను, చింతల బాలనర్సింహ్మా, నరేందర్, ఊటూరి శంకర్ గ్రామస్తులు గాదగోని రామ లింగయ్య, కమ్మంపాటి వెంకన్న, శంభులింగం, లింగస్వామి, కటికం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి సేవ చేసుకునే అవకాశం కల్పించండి....

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 10



మొదటినుండి కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా నికార్సైన కార్యకర్తగా పార్టీ అధికారంలో ఉన్నా,లేకున్నా గ్రామ శాఖ అధ్యక్షుడిగా పార్టీ కోసం నిరంతరం కృషిచేసిన మండలంలోని కొండపాక గూడెం గ్రామానికి చెందిన మామిడి సుధాకర్ రెడ్డి, తెలంగాణ శ్రీశైలం గా విరాజిల్లుతున్న చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ పాలక మండలిలో అవకాశం కల్పించాలని కోరారు. పార్టీలో తనతో పాటు ఉన్న ప్రతి కార్యకర్తకి ఆపదలో ఉన్నవారికి ముందు వరుసలో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న తనకు గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే అవకాశం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశమును పత్రికాభిముఖంగా కోరారు. బత్తుల కొంగు భాంగారంగా నిలుస్తున్న స్వామి సేవను చేసుకునే అవకాశాన్ని కల్పించాలని ఆశిస్తున్నారు.

# పాలకవీడు స్టేషన్ ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ

పాలకవీడు, జనవరి,10, ప్రభాతవార్త

పాలకీడు పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ కె. నరసింహ సూర్యాపేట జిల్లా శాంతిభద్రతల పరిరక్షణ మరియు పోలీస్ స్టేషన్ల పనితీరును పర్యవేక్షించే క్రమంలో భాగంగా, శనివారం నాడు సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ కె. నరసింహ ఐపీఎస్ పాలకీడు పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన స్టేషన్ రికార్డులు, ఆయుధ సామాగ్రి మరియు పరిసరాలను నిశితంగా పరిశీలించారు. తనిఖీలోని ప్రధానాంశాలు రికార్డుల పరిశీలన స్టేషన్లో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు మరియు పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను ఎస్పీ తనిఖీ చేశారు. కేసుల దర్యాప్తులో జాప్యం లేకుండా, పారదర్శకంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ ఎక్విప్మెంట్ తనిఖీ పోలీస్ స్టేషన్లోని ఆయుధాలు కమ్యూనికేషన్ సెట్లు మరియు ఇతర రక్షణ పరికరాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అత్యవసర సమయాల్లో వీటిని సమర్థవంతంగా వినియోగించేలా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. బాధితులకు భరోసా స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను ఓపికగా విని తక్షణమే స్పందించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు చిన్నారుల భద్రత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. శాంతిభద్రతలు మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు, ఇసుక అక్రమ రవాణా మరియు బెల్ట్ షాపులపై కఠినంగా వ్యవహరించాలని



అధికారులను ఆదేశించారు. రాత్రి పూట గస్తీని ముమ్మరం చేయాలని సూచించారు. ఎస్పీ సందేశం పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగేలా పారదర్శకంగా విధులు నిర్వహించాలి. సాంకేతికతను వాడుకుంటూ నేరాల నియంత్రణకు కృషి చేయాలి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.అని ఎస్పీ హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి, సీఐ చరమందరాజు, ఎస్బిసిఐ రామారావు, డి సి ఆర్ బి సి ఐ రాంబాబు, ఎస్సై కోటేష్, ఆర్ఎస్ఐ అశోక్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నివాళులర్పించిన ఎమ్మెల్యే వీరేశం



**కట్టంగూర్, జనవరి 10, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండలంలోని పామనగుండ్ల గ్రామ శివారులో 65వ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని కంటెయినర్ లారీ ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరు మృతి చెందాడు. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్ తెలిపిన ప్రకారం కట్టంగూర్ లోని పద్మశాలి నగర్ నకు చెందిన మేడబోయిన అంజన్(32)అనే వ్యక్తి చిట్యాల మండలం వట్టిమర్తి స్టేజీ వద్ద ఉన్న సిద్ధార్థ రైస్ ఇండస్ట్రీ నందు బాయిలర్ ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. రోజు వారిగానే పనులు ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై స్వగ్రామం బయలుదేరాడు. మార్గమధ్యంలోని పామనగుండ్ల గ్రామ శివారులోకి రాగానే హైదరాబాదు నుంచి విజయవాడ వైపు వెళుతున్న కంటెనయిర్ లారీ బైక్ను వెనుక నుంచి డీకొట్టింది. ఈ ప్రమాదంలో అంజన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య దురమ్మ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవిందర్ తెలిపారు.మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం.. కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన మేడబోయిన అంజన్ గారు రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, గోశిక అంజన్ కుమార్, ఐతగోని నర్సింహగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, కొంపెల్లి యాదయ్య గౌడ్, కానుగు లింగయ్య, గంటెకంపు లింగయ్య, అయితగోని సైదులు గౌడ్, సోమగాని రామకృష్ణగౌడ్, యర్కల శశిధర్, బొమ్మగాని మహేష్, ముషం ఉమేష్, మైనం అంబేద్కర్ తదితరులు ఉన్నారు.

## నో హెల్మెట్ నో పెట్రోల్ పై అవగాహన ర్యాలీ

డిండి, జనవరి 10, ప్రభాతవార్త,



నో హెల్మెట్ నో పెట్రోల్ జాతీయ రోడ్డు భద్రతా మాస ఉత్సవాల్లో భాగంగా ఎస్పీ శరత్చంద్ర పవర్ నో హెల్మెట్ నో పెట్రోల్ కార్యక్రమాన్ని ఉద్దేశించి శనివారం రోజున మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుంచి డీఎస్పీ శ్రీనివాసరావు గ్రామ యువకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పెట్రోల్ బంక్ సిబ్బందికి కూడా హెల్మెట్ లేకుండా వచ్చే వారికి కచ్చితంగా పెట్రోలు



పోయావద్దని ఆదేశించారు. ఒకవేళ వాహనదారులు ఎవరైనా హెల్మెట్ లేకుండా వచ్చి పెట్రోల్ కోసం సిబ్బందిపై ఒత్తిడి తెస్తే సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలువైన మనిషి ప్రాణాలను ప్రమాదాల బారిన పడకుండా నివారించేందుకు ప్రతి ఏటా జనవరిలో రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మన అందరి ప్రాణాల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యం లో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతి ద్విచక్ర వాహనదారుడు సహకరించి ప్రమాదరహిత జిల్లాగా నిలిపేందుకు కృషి చేయాలని డియస్పి కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సిహెచ్ బాలకృష్ణ, సర్పంచ్ నల్లగంతుల రవి, మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ సెల్ అధ్యక్షులు గడ్డమీది సాయి, మాజీ సర్పంచ్ బొల్లి శైలేష్, పీసీలు డేవిడ్, హుస్సేన్, వెంకటేష్ పాల్గొన్నారు.

## గురుకులాలో ఉన్నంత విద్యను సద్వియోగం చేసుకోవాలి

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 10** ఎన్ ఎస్ యు ఐ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్షుడు ఆడవత్ సర్దార్ నాయక్ రాష్ట్రంలోనే గురుకుల విద్యాలయాలో 202627 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు ఎన్ ఎస్ యు ఐ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్షుడు ఆడవత్ సర్ధార్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అర్హత కలిగిన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గురుకుల ప్రవేశాల కోసం ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ జనవరి 21 వరకు కొనసాగుతుందని ఫిబ్రవరి 21వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని పేర్కొన్నారు. ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పనిసరిగా ఫోటో, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం ( ఇన్కమ్ సర్టిఫికెట్ ) వంటే అవసరమైన సర్టిఫికెట్లు తీసుకొని, తమకు దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రానికి గాని లేదా ఆన్లైన్ కేంద్రానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. గడువు ముగిసేలోగా దరఖాస్తు పూర్తి చేసి ఫిబ్రవరి 21న జరిగే ప్రవేశ పరీక్షకు సిద్ధంగా ఉండాలని విద్యార్థులను ఆయన కోరారు. ఈ విలువైన అవకాశాన్ని ప్రతి అర్హత విద్యార్థి తప్పకుండా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మత్తు పదార్థాలకు బానిస అవకుండా చదువుకు బానిస అవ్వాలి

**ఎంపీ ఈటెల రాజేందర్**

**మొక్కగా ఉన్నప్పుడే మేలుకవాలు నేర్చుకోవాలి**

**కిక్ అంటే లైఫ్ గోల్ సాధించినప్పుడు వస్తది : చైతన్య రెడ్డి**

**బొమ్మలరామారం జనవరి 10 ప్రభాతవార్త:**





యువత మత్తు పదార్థాలకు బానిసవ్వకుండా చదువుకు బానిసైతే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని మల్కాజ్గిరి బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం మండలంలోని రంగాపూర్ గ్రామ శివారులో కోరే రాజ్ కుమార్ మరియు డైరెక్టర్ కోరే నవ్య అధ్యక్షణ ఏర్పాటుచేసిన హైదరాబాద్ డిఫెన్స్ కాలేజీ వార్షిక సంవత్సర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో ఇంటర్మీడియట్ సమయంలో చెడు వ్యసనాలకు ఎక్కువ ఆకర్షితులైతారని అలాంటివారు చదువుకు బానిసైతే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఆయన అన్నారు చదువే మనకు అన్నిటికి మార్గమని ఎదగాలని మనస్తత్వం ఉన్న ప్రతి విద్యార్థి చదువు ప్రాణంగా చూసుకోవాలి అయన అన్నారు. మాజీ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుల భారణ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కొర్రె రాజ్ కుమార్ విద్యార్థులను దేశ సేవకు పంపించడానికి నేషనల్ డిఫెన్స్ కాలేజీ ఏర్పాటు చేసి రాట్ తేలిన విద్యార్థులను తయారు చేస్తున్నారని అయన అన్నారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ సమయంలోనే అంటే మొక్కగా ఉన్నప్పుడే మనం చక్కగా పెరగడానికి ఎలాగైతే ఒక కట్టను చెట్టుకు ఆసరా పెడుతామో ఈ నేషనల్ డిఫెన్స్ కాలేజీ కూడా విద్యార్థులకు మొక్కగా ఉన్నప్పుడే చక్కగా ఎదగడానికి ఈ నేషనల్ డిఫెన్స్ కాలేజ్ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని దేశ సేవ చేయాలని ఆయన కోరారు. ప్రతి సంవత్సరం కాలేజీ యాజమాన్యం పిల్లలకు నూతన ఉత్తేజం ఇస్తుందని దేశ భక్తి గేయలు నూత్య ప్రదర్శనలు ఇంకా ఇంకా విద్యార్థులకు ఇవ్వాలని ఆయన అన్నారు.

: విద్యార్థి దశలో చాలామంది విద్యార్థులు పదో తరగతి పాస్ అయిపోతే మేము కాలేజీ పోతున్నాం మేము పెద్దవాళ్ళం అయ్యాం . మమ్మల్ని ఎవరు అడగరు అనే పొంతనతో ఉంటారని అలాంటివారు సిగరెట్లు కు మందు కు అమ్మాయలకు వారితోనే కిక్కు ఉంటుందని చెడువసనాలకు వెంటనే ఆకర్షితులైతారని అలాంటివారు జీవితంలో ఎదగడానికి అవి ఆటంకంగా వుంటాయని అయన అన్నారు.కిక్ అంటే లైఫ్ లో అనుకున్నది సాధించినప్పుడే ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులు వారి కోరికను చంపుకొని డబ్బులు పోగేసి తమ పిల్లలు విద్యావంతులై ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎంతో కష్టపడతారని వారి తల్లీ తండ్రుల కోసం ప్రతి విద్యార్థిలు ఆలోచించి మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి ఉన్నత శిఖరాలకు ఎదిగితే ఆ కిక్కే వేరే అని అయన తెలిపారు. డిఫెన్స్ కాలేజ్ ద్వారా మైండ్ తొ పాటు ఫిజికల్ గా ఫిట్ ఉంటారని దేశ సేవ చేసే మహాభాగ్యం ఈ డిఫెన్స్ కాలేజ్ ద్వారా అందుతుందని అయన అన్నారు. ప్రతివిద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు... ఈ కార్యక్రమం లో మాజీ సైనిక బ్రీగేడర్ ప్రశాంత హిలగిరి.మాజీ కలనల్ డీకే దాస్ దిన్ ఆర్కే రావు. ప్రిన్సిపాల్ అంజయ్య.విద్య వేత్త గుదే బాలనరసయ్య.మరియు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**బీబీనగర్, జనవరి 10 ప్రభాతవార్త**



:అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కళ్యాణ లక్ష్మి ్మ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి ్మ పేదింటి ఆడపిల్లల వివాహాలకు కొండంత అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, కాసుల ఆంజనేయులు గౌడ్ ఉప సర్పంచ్ గోలి నరసింహ్మా రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదువి ఉన్నత స్థానాలకు ఎదగాలి

**భువనగిరి రూరల్ జనవరి 10 ప్రభాతవా**

మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ మేధస్సును పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జీనియస్ పాఠశాలలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్యాలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవర్చుకొని చెడు మార్గాల వైపు వెళ్లకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకొచ్చి తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అన్నారు విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు, సమాజ సేవ కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి, చైర్మన్ పడాల శ్రీనివాస్, డైరెక్టర్స్ తోట శ్రీధర్, కంటం నాగేందర్, ఎ మణిపాల్ రెడ్డి, ఎస్ రాజిరెడ్డి, ఎన్ సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం డీఈఓ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, ముఖ్య అతిథులను తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు వివిధ రంగాలలో రాణిస్తున్న వారికి పాఠశాల యాజమాన్యం జ్ఞాపికలు అందజేసి అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి స్వర్ణలత, వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, ఏవో జి రవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలి

**బిజెపి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం**

**భువనగిరి రూరల్ జనవరి 10 ప్రభాతవార్త:**



అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద బాధితులతో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయిన ఇచ్చిన హామీలలో ముఖ్యమైన చేయుత పథకం కింద వృద్ధాప్య,వింతంతువు, వంటరి మహిళా లబ్ధిదారులందరికీ పింఛన్లు పెంచి మంజూరు చేస్తామని 2 వేల నుండి 4 వేలు వికలాంగులకు 6 వేల వరకు పెంచుతామని హామీ ఇచ్చి, నేటికీ కొత్త పెన్షన్ మంజూరు చేయకపోవడం, అమలు కానీ హామీలు ఇచ్చి కాలయాపన చేస్తున్నారని, ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలను మభ్య పెట్టడం సిగ్గుచేటని ప్రజలకు ఏమి సమాధానం చెప్తారో తెలియజేయాలని మరియు ఇచ్చిన హామీల మేరకు చెప్పిన విధంగా తక్షణమే పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేష్,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జె శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, దుర్గాపతి లక్ష్మీ ్మనారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ కోళ్ల బిక్షపతి, మేడి కోటేష్, పదరాజు ఉమా శంకర్ రావు,మంగు నరసింహారావు,బొర్రా రాకేష్ గారు, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లోజు సతీష్ గారు,యట వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉదుత భాస్కర్, బందారు లోకేష్, రత్నపురం శ్రీశైలం, కొలిచెలిమ మల్లికార్జున్, కానుకుంట్ల రమేష్, ఉషా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 10:**



ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా చివరి శనివారం పురస్కరించుకొని హాలియా సాయి ప్రతాప్ నగర్ లోని స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో హాలియా పరిసర గ్రామాల నుంచి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం భగవద్ ఆరాధన , అష్టోత్తర శతనామ తులసి అర్చన, సేవా కాలం, మూలమంత్ర హోమం, అనంతరం తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. గత 25 రోజులుగా నిర్వహిస్తున్న అష్టాక్షరి సహిత సుదర్శన లక్ష్మీ ్మ నరసింహ హోమం ఈనెల 12వ తేదీ తో 27 రోజులు ముగియడంతో మహా పూర్ణహుతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని స్థానాచార్యులు , దేవాలయం ట్రస్ట్ చైర్మన్ గోవర్ధనం రాఘవాచార్యులు కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఉప్పల రవీందర్, సింగరికొండ కిషన్, శ్రీనివాసరావు, మనాది రవీందర్, శ్రీలత, అరుణ, చంద్రకళ, లావణ్య, సుమలత, మహాలక్ష్మి ్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కన్నతల్లికి ఎంత కష్టం.. ఎంత కష్టం.!

## 10 నెలలుగా గదిలోనే నరకయాతన..

**కోదాడ, జనవరి 10, ప్రభాతవార్త:**

నవ మాసాలు మోసి అల్లారుముద్దుగా పెంచి ఉన్న ఆస్తిని తెగ నమ్మి రెండంతస్తుల భవనం నిర్మించి కొడుకుకు కట్టబెడితే కన్న పేగు బంధాన్ని మరచి కన్నతల్లిని తన కుమారుడి భార్య కొడుకు కోడలు చిత్రహింసలు పాలు చేసిన అమానవీయ సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా సత్తెనపల్లి ప్రాంతానికి చెందిన ముక్కన శ్రీనివాసరెడ్డి గత పది సంవత్సరాల క్రితం కోదాడలో స్థిరపడి, ఖమ్మం జిల్లా ముదిగొండలో గ్రానైట్ వ్యాపారం చేస్తున్నాడు. అయితే ప్రభుత్వ ఉపాధ్యాయుడైన ఆయన తల్లి అన్నపూర్ణమ్మ తమ సొంత గ్రామంలోని ఆస్తులను అమ్మి రెండు కోట్ల రూపాయలతో కోదాడలో క దుపుతీపితో కొడుకు శ్రీనివాసరెడ్డికి రెండు అంతస్తుల భవనం నిర్మించి ఇచ్చారు. అయితే రెండు సంవత్సరాల క్రితం భర్త కన్నుమూయడంతో అన్నపూర్ణమ్మ కొడుకు దగ్గరే



జీవనం సాగిస్తుంది. ఈ పరిణామం లో తన కుటుంబానికి తల్లి అన్నపూర్ణమ్మ చేతబడి చేయించిందని భార్యా కొడుకు కోడలు భూత వైద్యుని పిలిచి పూజలు చేయిస్తున్నారు. అన్నపూర్ణమ్మె చేతబడి చేయించిందనిశ్రీనివాసరెడ్డి భార్య కొడుకు కోడలు పది నెలల నుంచి ముసలమ్మను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారు. దీంతోపాటు ప్రతిరోజు కిటికీ నుంచి అన్నం పెట్టేవారు. ఈ పరిస్థితిలో శనివారం సదరు ఇంటి గది కిటికీ నుంచి కేకలు వినపడడం స్థానికులు గమనించి వెళ్లి చూడగా అన్నపూర్ణమ్మ ఆవేదనతో ప్రతిరోజు కోడలు మనవడు మనవరాలు నరకయాతన చూపిస్తున్నారని చిత్రహింసలు పెడుతున్నారని



రక్షించండి అని వేడుకుంది. ఇది గమనించిన ఆమె కోడలు మనవడు మనవరాలు. తమ ఇంట్లోకి రావడానికి వీలులేదని అడ్డుపడడంతో స్థానికులకు వారితో కొద్దిసేపు వాదన పెట్టుకోవడంతో చేసేదిలేక స్థానికులు పోలీసులకు ఫోన్ చేశారు. శ్రీనివాసరెడ్డి ఆయన కొడుకు కోడలు భార్యపై పట్టణ పోలీసులుకేసు నమోదు చేశారు. కాగా గత పది నెలల నుండి చేతబడిన పంతో తనను కోడలు మనవడు మనవరాలు చిత్రహింసలు పెడుతున్నారని తనకునెల వారి వచ్చే 38 వేల పెన్షన్ వాళ్లే తీసుకుంటున్నారని విలేకరుల ఎదుట అన్నపూర్ణమ్మ కన్నీటి పర్యంతమైంది. వారి నుండి తనను కాపాడాలని వేడుకోవడం స్థానికులను కంటతడి పెట్టించింది.

## జిల్లా కోఆర్డినేటర్ షేక్ ఇమామ్ పాషా





**మునగాల ,జనవరి 10, ప్రభాతవార్త :**

గర్భిణీలకు ఆపద సమయంలో ఆదుకునే 102 సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా 102 కోఆర్డినేటర్ షేక్ ఇమామ్ పాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్త్రీల వైద్య సేవల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ్మ ఒడి పేరు మీద 102 సేవలు అందిస్తుందన్నారు. గర్భిణీలకు బాలింతలకు దగ్గర్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు తరలించి తిరిగి ఇంటి వద్దకు చేర్చే సదుపాయం కల్పించిందన్నారు. మారుమూల గ్రామంలో ఉన్నటువంటి మహిళలు వైద్య సేవలు అందించడం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. గ్రామాల్లోని ఆశ వర్కర్లు వైద్యం అందించేందుకు సహకరించడంతో పాటు వారికి సాధారణ కాన్పు అయ్యే విధంగా సేవలందించినట్లు చెప్పారు.

## అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీలకు సీమంతం



**ము నగాల ,జనవరి 10, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని తాడ్వాయి లో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీల కు శనివారం సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చిపాపయ్య పాల్గొన్ని మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలను అన్నిరంగాల్లో రాణించడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు గుర్తుచేశారు.గర్భిణిల కు పండ్లు, గాజులు, స్వీట్లు అందించి శ్రీమంత కార్యక్రమాన్ని చేశారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి సూపర్వైజర్ స్వర్ణలత, వార్డు సభ్యురాలు మొలుగూరి లాలమ్మ, అంగన్వాడీ టీచర్లు గౌతమి, రాణి, వేనేపల్లి అనితా, అలివేలు, అంగన్వాడీ ఆయా కొండమీది మంగమ్మ, ఆశ కార్యకర్తలు మయురి,కళమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను తొలగిస్తున్న బిజెపి నాయకులు....

**చింతపల్లి,జనవరి10,ప్రభాతవార్త:**



చింతపల్లి గ్రామంలోని 7వ వార్డులో దారి లేకుండా చెట్లు ఎపుగా పెరిగి రాకపోకలకు ప్రజలకు ఇబ్బందిగామారి విష సర్పాలు ఇండ్లలోకి ప్రవేశిస్తున్నాయని భయాందోళనలతో బతుకుతున్నామని స్థానికులు అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోకపోవడంతో భారతీయ జనతాపార్టీ దృష్టికి ప్రజలకు తీసుకురావడంతో జరిగింది.అట్టి విషయమై 10రోజులక్రితం ఆ సమస్యని పంచాయతీ కార్యదర్శి దృష్టికికి, అదే విధంగా సోషల్ మీడియా ద్వారా కూడా తెలియజేయడం జరిగిందని బీజేపీ నాయకులు తెలిపారు. ప్రజల ఇబ్బంది చూడలేక శనివారం బీజేపీ మండల నాయకులు చెట్లను తమ సొంత ఖర్చుతో తొలగించారు.దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సముద్రాల నగేష్,బిజెపి జిల్లా నాయకులు శివర్ల రమేష్,వార్డు సభ్యులు జక్కుల రమేష్,సోమరాజు మోనిక ప్రదీప్,కడారి కృష్ణా,నాగరాజు పాల్గొన్నారు.

## రాశిక నర్సింహా మృతి బాధాకరం...



**చింతపల్లి,జనవరి10,ప్రభాతవార్త:**

రాశిక నర్సింహా మృతి బాధాకరమని,వారి కుటుంబానికి తీరని లోటని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు.మండల పరిధిలోని తీదేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు రాశిక నర్సింహా మృతి చెందిన విషయం తెలుసుకొని శనివారం ఎమ్మెల్యే బాలునాయక్ నర్సింహా భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,మాజీ సర్పంచ్ కాయితీ జీతేందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## హెల్మెట్ లేకుండానే పెట్రోల్!

### మర్రిగూడలో నో హెల్మెట్ - నో పెట్రోల్ నిబంధనలకు తూట్లు

### చూడని అధికారులు.. మండిపడుతున్న ప్రజలు



**మర్రిగూడ, జనవరి 10 ప్రభాత వా**

మర్రిగూడ పట్టణంలో నో హెల్మెట్ - నో పెట్రోల్ నిబంధనలను పెట్రోల్ బంక్ యజమానులు బహిరంగంగానే ఉల్లంఘిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హెల్మెట్ లేకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు యథేచ్ఛగా పెట్రోల్ సరఫరా చేస్తూ ట్రాఫిక్ నిబంధనలను తృణప్రాయంగా చూస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా ప్రభుత్వం నో హెల్మెట్ - నో పెట్రోల్ నిబంధనను కఠినంగా అమలు చేస్తోంది. అయితే, ఈ నిబంధనలను అమలు చేయాల్సిన అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెట్రోల్ బంకుల వద్ద ఎలాంటి తనిఖీలు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని, అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ప్రజలు మండిపడుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పెట్రోల్ బంకులపై తక్షణమే తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలను ఉల్లంఘించే బంకుల లైసెన్సులను రద్దు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నో హెల్మెట్ - నో పెట్రోల్ నిబంధనను కఠినంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పట్టా కలిగిన రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

**మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి10,ప్రభాతవార్త:**

పట్టాపుస్తకం కలిగిన రైతులు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత రైతులకు సూచించారు. శనివారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చన్నారు. పి.ఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడి తప్పనిసరి అన్నారు. బీమా, సబ్సిడిలు, రుణాలు, ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయన్నారు.

## మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఓరుగంటి బ్రహ్మం



**... కోదాడ, జనవరి 10, ప్రభాతవార్త:**

కోదాడ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చిన్నపరెడ్డి అధ్యక్షతన జరిగిన మిల్లర్ల సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షునిగా ఓరుగంటి వెంకట బ్రహ్మం,ప్రధాన కార్యదర్శిగా కొత్త బ్రహ్మయ్య,కోశాధికారిగా నరేంద్రుని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా పశ్యా నవీన్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా మట్టా కృష్ణారెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, గౌరవ సలహాదారులుగా జి సత్యనారాయణ, కే నర్సి రెడ్డి లను మిల్లర్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బ్రహ్మం మాట్లాడుతూ తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన మిల్లర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మిల్లర్లు ఎదుర్కొనే ఏ విధమైన సమస్యలకైనా సామరస్య పూర్వక పరిష్కార మార్గాలకు ప్రయత్నిస్తానన్నారు. అధికారులకు, మిల్లర్లకు, హమాలీలకు సమన్వయకర్తగా పనిచేస్తూ వివాదరహితంగా మిల్లర్స్ అసోసియేషన్ బాధ్యతలను నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మిల్లర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.